


www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**శనివారం** జనవరి 13,2024

శ్రీ శోభకృత్ నామ సంవత్సరందక్షిణాయనం - హేమంత ఋతువుపుష్యమి మాసం - శుక్లపక్షం
తిథి:విదియ మ2.29వరకువారం:శనివారం (స్థిరవాసరే)
నక్షత్రం:శ్రవణం సా4.23 వరకు యోగం:వజ్రం 1.49 వరకుకరణం:కౌలువ మ2.29 వరకు తదుపరి తైతుల రా1.24 వరకువర్జ్యం:రా8.07 - 9.37దుర్ముహూర్తము:ఉ 6.37 - 8.06అమృతకాలం:ఉ8.04వరకు %ఉ %మరల తె5.06నుండిరాహుకాలం:ఉ9.00 - 10.30
యమగండ/కేతుకాలం:ఉ1.30 - 3.00
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 115 వైఎస్ఆర్/కడప శనివారం 13 జనవరి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 115 YSR/KADAPA Saturday, 13 January 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# నాసిక్‌లో మోదీ ఆధ్యాత్మిక పర్యటన.

### . భక్తులతో కలిసి రామ భజన

ముంబై: జనవరి 12 (తరణం బ్యూరో) అయోధ్యలో ప్రాణ ప్రతిష్ఠ వేళ మహారాష్ట్రలోని నాసిక్‌లో శుక్రవారం ఆధ్యాత్మిక పర్యటన చేపట్టారు. నాసిక్‌లో మెగా రోడ్డు షో నిర్వహించారు. అనంతరం రాంఘాట్‌కు చేరుకుని గోదావరి నదీమాతకు పూజలు చేశారు.ఇక చారిత్రక కాలారామ్ కాలారామ్ మందిర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో పూజారులు, భక్తులతో కలిసి రామ భజన చేశారు. ఆ ప్రాంతంలో పర్యటించి ప్రధాని భావోద్వేగానికి గురయ్యారు.ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ఇవాళ నాసిక్ రావడం సంతోషంగా ఉందని తెలిపారు. పంచవటి ప్రాంతంలో సీతారాములు గడిపారన్న నమ్మకం ఉందని చెప్పారు. రాముడు చాలాకాలంపాటు పంచవటిలో ఉన్నారని అన్నారు. అనంతరం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా తపోవన్ గ్రౌండ్‌లో నేషనల్ యూత్ ఫెస్టివల్‌ను మోదీ ప్రారంభించారు.అయోధ్య ప్రాణప్రతిష్ఠ సందర్భంగా అన్ని ఆలయాల్లో పరిశుభ్రత క్యాంపెయిన్‌ను మొదలు పెట్టాలని తెలిపారు. దేశంలో యువశక్తి అత్యంత ముఖ్యమైనదని.. దేశ లక్ష్యాలను చేరుకోవడంలో యువత బలమైన మనస్తత్వం మీదే ఆధారపడి ఉంటుందని చెప్పారు. ప్రపంచంలోనే భారత్ అతిపెద్ద ఐదో ఆర్థిక వ్యవస్థగా



అవతరించింది. టెక్నాలజీ రంగంలో భారత్ వృద్ధి చెందుతోందన్నారు. ప్రధాని వెంట మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సీఎంలు దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్, ఇతర బీజేపీ నేతలు ఉన్నారు

# బంగ్లా ప్రధానిగా అయిదోసారి హసీనా ప్రమాణం



ఢాకా: జనవరి 12 (తరణం బ్యూరో)అవామీ లీగ్ అధినేత్రి షేక్ హసీనా(76) గురువారం బంగ్లాదేశ్ ప్రధానమంత్రిగా అయిదోసారి ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవలి ఎన్నికల్లో అవామీ లీగ్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే.ఈ ఎన్నికలను ప్రధాన ప్రతిపక్షం బీఎన్‌పీతోపాటు ఆ పార్టీ మిత్ర పక్షాలు బహిష్కరించాయి.అధ్యక్ష భవనంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు మహ్మద్ షహబుద్దీన్ దేశ 12వ ప్రధానిగా హసీనాతో ప్రమాణం చేయించారు. దీంతో వరుసగా నాలుగోసారి, మొత్తమ్మీద అయిదోసారి ఆమె ప్రధానిగా పగ్గాలు చేపట్టినట్లయింది. అనంతరం మంత్రివర్గ సభ్యులు కూడా ప్రమాణం చేశారు.

# వారి కుట్రతోనే వివాదం.

### .మాల్దీవుల మాజీ రాయబారి



ఢిల్లీ: జనవరి 12 (తరణం బ్యూరో)భారత్, మాల్దీవుల మధ్య సంబంధాలు దెబ్బతినేందుకు అక్కడ అధికారంలో ఉన్న ఇస్లామిక్ కన్జర్వేటివ్ పార్టీయే కారణం అని మాల్దీవుల్లో గతంలో భారత హై కమిషనర్‌గా పనిచేసిన మనోహర్ మూలే తెలిపారుమాల్దీవుల ప్రజల మనసును కలుషితం చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారు. దీని వెనుక చైనా పాత్ర కీలకంగా ఉంది. పర్యాటక దేశంలోని కన్జర్వేటివ్ ఇస్లామిస్టులకు చైనా తన పూర్తి అండదండలందిస్తోంది.అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్న కన్జర్వేటివ్ ఇస్లామిస్టులు అభివృద్ధి వైపు ఎక్కువ మొగ్గు చూపుతారనే పేరుంది. అదే సమయంలో ఇస్లామిక్ భావజాలాన్ని ఎక్కువగా కలిగి ఉంటారు. మహ్మద్ మొయిజ్జు మాల్దీవుల్లో అధికారం చేపట్టినప్పటి నుంచి పాలనలో కొంత ఇస్లామిక్ రంగు కనిపిస్తోంది.మొయిజ్జు ప్రధాని అయిన తర్వాత తొలుత టర్కీలో పర్యటించారు. రెండవ పర్యటన కోసం చైనాకు వెళ్లారు. నిజానికి మహ్మద్ మొయిజ్జు మాల్దీవుల మాజీ అధ్యక్షుడు అబ్దుల్లా యమీన్‌ను అనుసరించే వ్యక్తి అబ్దుల్లా యమీన్ కరుడు గట్టిన భారత్ వ్యతిరేకి అని తెలిసిందే.ప్రస్తుతం మహ్మద్ మొయిజ్జు చేపట్టినట్లుగానే 2015లో అబ్దుల్లా యమీన్ ఇండియా అవుట్ క్యాంపెయిన్‌ను చేపట్టారు' అని మనోహర్ మూలే వివరించారు. ఇటీవల లక్షద్వీప్‌లో పర్యటించిన ప్రధాని మోదీపై మాల్దీవుల మంత్రులు సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. దీంతో తీవ్ర వివాదం రేగింది. వేల సంఖ్యలో భారత పర్యాటకులు తమ మాల్దీవుల పర్యటనలను రద్దు చేసుకున్నారు. సోషల్ మీడియాలో బాయ్‌కాట్ మాల్దీవులు పిలుపును కూడా ఇచ్చారు. ఈ పిలుపుతో దిగి వచ్చిన మాల్దీవుల ప్రభుత్వం ఆ మంత్రుల వ్యాఖ్యలతో తమకు సంబంధం లేదని పేర్కొంది. మోదీపై వ్యాఖ్యలు చేసిన ముగ్గురు మంత్రులను మంత్రివర్గం నుంచి సస్పెండ్ చేసింది.

# ఫిబ్రవరి 1న కేంద్రం మధ్యంతర బడ్జెట్



ఢిల్లీ: జనవరి 12 (తరణం బ్యూరో)పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 31 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలు ఫిబ్రవరి 9న ముగియనున్నాయి. సమావేశాల్లో భాగంగా ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెడతారని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు.సమావేశాలు ప్రారంభమయ్యే తొలిరోజు ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు.ఈ ప్రసంగంలో ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలను వివరిస్తారు.ఈ ఏడాది పార్లమెంట్ సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ టర్మ్‌లో చివరగా జరగబోయే ఈ బడ్జెట్ సమావేశాలు రాజకీయ ప్రాధాన్యాన్ని ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# టీడీపీ నుంచి వైసీపీలోకి మొదలైన చేరికలు...

### శపథాన్ని అమలు చేస్తున్న కేశినేని నాని..

అమరావతి : జనవరి 12 (తరణం బ్యూరో) రాజకీయాల్లో విజయవాడకు ప్రత్యేక స్థానం ఉంది. ప్రస్తుతం బెజవాడ రాజకీయం గరంగరంగా కొనసాగుతోంది. ఒకవైపు టీడీపీ నుంచి వైసీపీలోకి వలసల పర్వం ప్రారంభమైంది.మరోవైపు జగన్ సమక్షంలో కేశినేని నాని వైసీపీలో చేరారోలేదో ఇలా మూడో జాబితాలో విజయవాడ ఎంపీ ఇంచార్జ్‌గా కేశినేని నాని పేరును ప్రకటించారు. ఏ బాధ్యతలు అప్పగించినా సంతోషంగా నిర్వరిస్తానని చెప్పిన కేశినేని.. మూడో జాబితాలో తన పేరు ప్రకటించడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే విజయవాడలోని టీడీపీని 60శాతం ఖాళీ చేస్తానని శపథం చేశారు కేశినేని నాని. ఈ క్రమంలోనే వరుసగా వైసీపీలోకి వలసలు పెరిగాయి.తిరువూరు టీడీపీ నేత స్వామిదాస్ - సుధారాణి దంపతులు సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరారు.1994, 1999 లో రెండు సార్లు తిరువూరు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యేగా గెలుపొందారు స్వామిదాస్. ఎంపీ ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, మొండితోక అరుణ్‌కుమార్, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావులతో కలిసి సీఎం జగన్‌ను భేటీ అయ్యారు స్వామిదాస్ దంపతులు. వైసీపీ సిద్ధాంతాలు, సీఎం జగన్ పాలసీలు నచ్చి ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారాయన. పేదలకు రెండున్నర లక్షల కోట్లు పంచిన మహానుభావులు జగన్ అన్నారు స్వామిదాస్. పార్టీ ఏ బాధ్యత అప్పగించినా చిత్తశుద్ధితో తన వంతు కృషి చేస్తానన్నారు. వైసీపీలో చేరిన



స్వామిదాస్ దంపతులను అభినందించారు కేశినేని నాని.ఇది ఆరంభం మాత్రమే. తమను అవమానించిన వారందరికీ తగిన గుణపాటం చెప్తామన్నారు కేశినేని నాని. అది కేశినేని మార్క్ అన్నారు. మరోవైపు పెడనలో మార్పు.. మూడో జాబితాలో మంత్రి జోగిరమేష్‌ను పెడన నుంచి పెనమలూరుకు షిఫ్ట్ చేశారు. పెడన ఇంచార్జ్‌గా ఉప్పాల రామును నియమించారు. అభ్యర్థులు అందరికీ తెలిసిన పాతవాళ్లే. మూడో జాబితాలో స్థానభ్రంశం మార్పు మార్క్ స్పష్టంగా కన్పించింది. ఇటు అసెంబ్లీ అటు లోక్ సభ స్థానాల్లో క్లీన్‌స్వాప్ టార్గెట్‌గా వైసీపీ హైకమాండ్ యాక్షన్ ప్లాన్ చేపడుతోంది

# వాణిజ్య నౌకలకు రక్షణగా భారత యుద్ధ నౌకలు



దిల్లీ: జనవరి 12 (తరణం బ్యూరో)అరేబియా సముద్రంలో గత వారం హైజాక్‌కు గురైన నౌకలోని సిబ్బందిని భారత నావికా దళానికి చెందిన మెరైన్ కమాండోలు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి కాపాడారుఈ క్రమంలో ఆ ప్రాంతంలో సోమాలియా పైరెట్లను, డ్రోన్ దాడులను అడ్డుకునేందుకు భారత నావికాదళం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా అరేబియా సముద్రం, ఏడెన్ గల్ఫ్ ప్రాంతంలో ఆరు నుంచి 10 ప్రధాన యుద్ధ నౌకలను మోహరించినట్లు సైనికాధికారులు శుక్రవారం వెల్లడించారు. సముద్రంలో ప్రతి కదలికను ఇవి నిశితంగా గమనిస్తున్నాయని, ఎలాంటి సమస్య ఉత్పన్నమైనా తక్షణం స్పందించే విధంగా సంసిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వాణిజ్య నౌకలకు రక్షణగా ఇవి నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నాయి.గత వారం 15 మంది భారతీయులు సహా 21 మంది సిబ్బంది ఉన్న ఎం.వి. లీలా నార్‌ఫోన్ నౌకను సోమాలియా పైరెట్లు హైజాక్ చేశారు. వెంటనే భారత నావికాదళం ఐఎన్ఎస్ చెన్నై డిస్ట్రాయర్ నౌకను, యుద్ధ విమానాన్ని రంగంలోకి దింపింది. నౌకలోకి మెరైన్ కమాండోలు ప్రవేశించి సిబ్బందిని కాపాడారు.గాజాపై ఇజ్రాయెల్ యుద్ధానికి నిరసనగా.. ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకలే లక్ష్యంగా గత కొన్ని వారాలుగా హౌతీ రెబల్స్ దాడులు చేస్తున్నారు. వారికి మద్దతుగా కొందరు పైరెట్లు అరేబియా సముద్రంలో నౌకలను హైజాక్ చేస్తున్నారు. దీంతో వారిని కట్టడి చేసేందుకు అమెరికా, బ్రిటన్ సైన్యాలు శుక్రవారం హౌతీ రెబల్స్‌పై ప్రతీకార దాడులు నిర్వహించాయి. యెమెన్‌లో వారి అధీనంలో ఉన్న డజనుకుపైగా స్థావరాలపై బాంబుల వర్షం కురిపించాయి.

# తెలంగాణలో పెట్టుబడులకు గూగుల్ సంసిద్ధత

హైదరాబాద్: జనవరి 12 (తరణం బ్యూరో) తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టడానికి గూగుల్ సంసిద్ధత వ్యక్తం చేసింది.వింగ్స్ ఆఫ్ ఫైర్' పుస్తక రచయిత అరుణ్ తివారి, ప్రముఖ కాన్సర్ రోబోటిక్ సర్జన్ డాక్టర్ చిన్నబాబు సుంకవల్లి, అమెరికాలో పీఐ హెల్త్ క్యాన్సర్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వినాయక చింతపల్లితో కలిసి గూగుల్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ తోట గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణలో పెట్టుబడులపై చర్చించారు. ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి చంద్రశేఖర్ ఈ సందర్భంగా సుముఖత వ్యక్తం చేశారు. ప్రతి రంగాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావితం చేస్తోందని.. తెలంగాణలో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం వంటి రంగాల డిజిటలీకరణలో భాగస్వాములవుతామని ఆయన చెప్పారు. గూగుల్ మ్యాప్స్, గూగుల్ ఎర్త్ ప్లాట్‌ఫాంలను ఉపయోగించి రహదారి భద్రతపై



తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రితో చర్చించారు. ఈ సమావేశంలో మంత్రులు డి.శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతి పరితపించిన బి.ఆర్ అంబేద్కర్...

**ఎంపీడీవో వెంకటేశ్వర్లు**
**ఏవో శివకుమార్**



నెల్లూరు జనవరి 12(తరణం బ్యూరో )ఈ నెల 19వ తేదీన విజయవాడలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం జరుగుతుందని,120 అడుగుల విగ్రహాన్ని సీఎం జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరిస్తారని ఎంపిడివో వెంకటేశ్వర్లు తెలిపారు. సామాజిక సమత సంకల్పం కార్యక్రమంలో భాగంగా సైదాపురంలోని ఆసుపత్రివద్ద ఏర్పాటై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి అధికారులు పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అక్కడ వెలుగు వి వో ఏ లు కోలాటం వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏవో శివకుమార్,డాక్టర్ జనార్ధన్.ఐసిడిఎస్ సిబ్బంది.ఎ.ఎన్.ఎంలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ప్రత్యేక యాప్ లో కుల గణన నమోదు చేయాలి..

**ఎంపీడీవో వెంకటేశ్వర్లు**



నెల్లూరు జనవరి 12(తరణం బ్యూరో )గ్రామాల్లో ఈనెల 28వ తేదీ వరకు కుల గణన కార్యక్రమం జరుగుతుందని, కులాల లెక్కలు ఖచ్చితంగా ఉండాలని ఎంపిడివో వెంకటేశ్వర్లు సూచించారు. సైదాపురంలోని మండల పరిషత్ కార్యాలయంలో వాలంటీర్లు, కార్యదర్శులకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రత్యేక యాప్ లో గ్రామాల్లో తిరిగి కుల గణన చేపట్టాలని, అన్నీ వివరాలు సక్రమంగా ఉండేలా చూడాలని ఎంపిడివో వివరించారు.ఈ కార్యక్రమంలో ఎ.వో శివకుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

# వైకాపా నేత పొనక శివకుమార్ రెడ్డి

**దంపతులను మర్యాదపూర్వకంగా కలిసిన..**
**ఎమ్మెల్సీ మెరిగా మురళిధర్**



నెల్లూరు జనవరి 12(తరణం బ్యూరో )గూడూరు పట్టణంలోని కరణాల వీధిలో నివాసముంటున్న వైకాపా నేత పొనకా శివకుమార్ రెడ్డి నివాసంలో స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ, శివకుమార్ రెడ్డి దంపతులను ఎమ్మెల్సీ మరియు వైకాపా నియోజకవర్గ సమన్వయ కర్త మేరిగ మురళీధర్ కలిశారు. సంక్రాంతి శుభాకాంక్షలు ఒకరికొకరు చెప్పుకున్నారు.కొద్ది సేపు రాజకీయాలపై మాట్లాడున్నారు. అనంతరం ఎమ్మెల్యే మేరిగ మురళీధర్ ను పొనకా దంపతులు సత్కరించారు. అలాగే దేవసేనమ్మ, శివకుమార్ రెడ్డిలకు మురళీధర్ పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

**జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శ్రీనివాస రాజు**



రాజంపేట .జనవరి. 12 (తరణం ప్రతినిధి) యువత వివేకానంద స్వామిని ఆదర్శంగా తీసుకోవాలని రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఎల్లటూరు శ్రీనివాసరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రపంచానికి భారతదేశం ఆధ్యాత్మిక విలువలను చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని అన్నారు. ఆయన బోధనలు ఎప్పుడూ యువతకు స్ఫూర్తినిస్తాయన్నారు. స్వామి వివేకానంద ప్రసంగాలు యువకుల్లో చైతన్యం నింపుతాయని, అందుకే ఆయన జయంతి రోజైన జనవరి 12న జాతీయ యువజన దినోత్సవం లేదా నేషనల్ యూత్ డే గా నిర్వహించాలని 1984లో భారత ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. 1985 నుంచి ఏటా వివేకానందుడి ఆదర్శాలు కొనసాగేలా యువజన దినోత్సవం జరుపుకుంటున్నాం అన్నారు. ఈ రోజును యువ దివస్ అని కూడా పిలుస్తారని తెలియజేశారు.

# నంద్యాల - కడప డెమోరైలును రేణిగుంటవరకు నడపటం అభినందనీయం

**-ప్రసాద్ ఆర్ సి పి.**




కడప , చిన్న చౌక్, జనవరి -12-(తరణం విలేఖరి)-కడపప్రజలకు మెరుగైన రైల్వేప్రయాణాలు మరింత అందుబాటులోకి రావాలని రాయలసీమ కమ్యూనిస్టుపార్టీ నగరకార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్ కోరారు.శుక్రవారం ఆర్ సి పి కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడప - నంద్యాల డెమోరైలు రేణిగుంటవరకు నడపటం కడపప్రజలకు ఎంతోఉపయోగకరమని, అలాగే ఆదారిలో వెళుతున్న సూపర్ ఫాస్ట్ రైళ్లనుకూడా ప్రధానప్రాంతాలైన రాజంపేట, ఓబులవారిపల్లి, కోడూరు ప్రాంతాలలో ఆపాలని, కరోనాకంటే ముందు అయాప్రాంతాలలో అన్నిరైళ్లు ఆగేవని, రానురాను ఆ ప్రాంతాలను పూర్తిగా విస్మరించారని ఆప్రాంతప్రజలకు రైల్వేరవాణాసౌకర్యం ఎంతోభారంగా మారిందని, మునుపటిలా అన్నిరైళ్లను ఆపాలని ఆయన కోరారు. ఆర్టీసీ రవాణాచార్జీలతో పోల్చుకుంటే రైల్వేచార్జీలు పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉన్నాయని ఆకారణంచేతనే ఎక్కువమంది రైలుప్రయాణాలు చేస్తున్నారని దీనినిపరిగణలోకి తీసుకుని మరికొన్ని లోకల్ రైళ్లను నడపాలని, కడప - నంద్యాల డెమోరైలు రేణిగుంటవరకు నడుపుటకు అనుమతులు ఇచ్చిన రైల్వే సంబంధిత అధికారులకు రాయలసీమ కమ్యూనిస్టుపార్టీ అభినందనలు తెలుపుతున్నదని ఆయన తెలిపారు.

# వైఎస్సార్సీపి మదనపల్లి నియోజకవర్గం ఇంఛార్జ్ గా ఎస్.నిస్సార్ అహ్మద్.

**అభిమానులు సంబరాలు.**
**సియం, మంత్రి, ఎంపీ లను కలసి కృతజ్ఞతలు తెలిపిన నిస్సార్ అహ్మద్.**



మదనపల్లె జనవరి 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అన్నమయ్య జిల్లా, మదనపల్లి నియోజకవర్గం వైఎస్సార్సీపి ఇంఛార్జ్ గా ఎస్.నిస్సార్ అహ్మద్ నియమితులయ్యారు. గురువారం వైకాపా అధిష్టానం ఎంపీ, ఎమ్మెల్యేల మూడో జాబితాను విడుదల చేసింది. కొన్ని రోజుల క్రితం మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన నిస్సార్ అహ్మద్ మదనపల్లి నియోజక వర్గంలో ప్రముఖులను కలుస్తూ వస్తున్నారు. అదేవిధంగా పట్టణ ప్రధాన కూడళ్లలో పెద్దఎత్తున బ్యానర్లను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో ఆయనను మదనపల్లి ఇంఛార్జ్ గా పార్టీ అధిష్ఠానం నియమించడం తో ఊహాగానాలకు తెరపడింది. ఈ నేపథ్యంలో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు ఎస్.నిస్సార్ అహ్మద్ కు శుభాకాంక్షలు తెలుపుతు పార్టీ ప్రకటన రాగానే పట్టణ ప్రధాన కుడళ్ళలో పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి అభిమానులు సంబరాలు చేసుకొన్నారు. అలాగే అయన స్వగృహం నుండి కాలనీ గేట్ నందు గల పార్టీ ఆఫీస్ వరకు ఊరేగింపు నిర్వహించడం జరిగింది. అలాగే అయన శుక్రవారం ముఖ్య మంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రా రెడ్డి లను కలసి పుష్ప గుచ్చం అందించి సన్మానించడం జరిగింది అలాగే కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా జిల్లా లోని ప్రముఖ నాయకులు ను, పార్టీ శ్రేణులను కలిసుకొన్నారు. దింతో మదనపల్లె లో వైఎస్ఆర్సిపి ఇంచార్జి ఎస్. నిస్సార్ అహ్మద్ ను పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలుసుకొని శుభాకాంక్షలు తెలపడం జరుగుతోంది.

# యన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె ఆధ్వర్యంలో 18 ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు.

**అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి.**




మదనపల్లె జనవరి 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె ఆధ్వర్యంలో 18 ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి వెల్లడించారు. శుక్రవారం స్థానిక లయన్స్ కంటి ఆసుపత్రిలో కంటి శస్త్ర చికిత్సలు అనంతరం వారికి విజన్ టెస్ట్ లు పూర్తి చేసి వైద్యులు సూచనలు అందించి వారిని వారి ఇండ్లు కు పంపడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అప్పిన పల్లి భాస్కరాచారి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందత్వ నివారణకు గాను విజయ వంతంగా లయన్స్ కంటి ఆసుపత్రి సహకారం తో నిర్వహిస్తున్న ఉచిత శస్త్ర చికిత్సలు విజయ వంతం గా జరుగుతున్నాయని అన్నారు. ముమ్ముందు ఇదేవిధంగా మరిన్ని క్యాంపు లు నిర్వహిస్తు పేద ప్రజలకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు. అందత్వం తో పేదలు ఇబ్బంది పడకుండా లయన్స్ క్లబ్ సేవలు కొనసాగుస్తామని చెప్పారు.ఈ కార్యక్రమం లో ఎంజెఎఫ్, పిఆర్ఓ లయన్ గౌతమ్ రెడ్డి, లయన్ ఐ హాస్పిటల్ చైర్మన్ లయన్ భాస్కర్ నాయుడు, జిఎస్టి సభ్యుడు లయన్ మహేష్ , లయన్ డాక్టర్ నివేదిత మరియు ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

**పండుగ శుభాకాంక్షలు తెలిపిన రైల్వే క్లాస్ వన్ కాంట్రాక్టర్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి**




బద్వేలు జనవరి 12 తరణం ప్రతినిధి బద్వేలు నియోజకవర్గ ప్రజలకు అన్ని వర్గాల వారికి తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పార్టీ యువ నేత రితేష్ కుమార్ రెడ్డిలకు రైల్వే క్లాస్ వన్ కాంట్రాక్టర్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఆయన భావాలు ఇలా ఉన్నాయి ముంగిళ్ళలో శాంతి సుమాల పరిమళంతో రంగవల్లుల హారం మకర సంక్రాంతికి స్వాగతం పలుకుగా సంక్రాంతి లక్ష్మి ముంగిట్లోకి వచ్చింది..!కోడి కూతకు ముందే లేచి ముద్ద మనోహర ముద్దుగుమ్మలు గొబ్బెమ్మలతో మకర సంక్రాంతికి స్వాగతం పలుకగా సంక్రాంతి లక్ష్మి ముంగిట్లోకి వచ్చింది..!తూర్పు తెరపై బాలభానుడు అరుదెంచక ముందే డూ డూ బసవన్నల ఆటలతో, హరిదాసు కీర్తనలతో మకర సంక్రాంతికి స్వాగతం పలుకుగా సంక్రాంతి లక్ష్మి ముంగిట్లోకి వచ్చింది.అంబరాన రంగురంగుల గాలిపటాల అలలతో, పిండి వంటల సువాసనలతో ముక్కారు పంట సిరులు నటింట చేరగా అన్నదాతల చిరునవ్వుతో మకర సంక్రాంతికి స్వాగతం పలకగా సంక్రాంతి లక్ష్మి ముంగిట్లోకి వచ్చింది.భోగిమంటలతో నిసిరాత్రి చీకట్లను పారద్రోలుతూ మకర సంక్రాంతికి స్వాగతం పలుకుగా సంక్రాంతి లక్ష్మి ముంగిట్లోకి వచ్చింది.కోడిపందాల ఎడ్ల పందాల గెలుపు ఈలలతో మకర సంక్రాంతికి స్వాగతం పలుకగా పలుకుగా సంక్రాంతి లక్ష్మి ముంగిట్లోకి వచ్చింది.మన సంక్రాంతి సంస్కృతి సాంప్రదాయం కలకాలం నిలవాలని కోరుకుంటూ మీకు మీ కుటుంబ సభ్యులకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు సూర్యనారాయణ రెడ్డి

# రక్తదానం కష్టం కాదు నాకు చాలా ఇష్టంలి

**హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్**

రాయచోటి జనవరి 12 తరణం ప్రతినిధి ఒక ప్రాణం కాపాడాలంటే వైద్యుడే కానక్కర్లేదు రక్త దానం చేసినా చాలు అత్యవసర పరిస్థితుల్లో గుండె వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి రక్తదానం చేయడం గర్వంగా ఉందంటూ హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ తెలిపారు. నేను ఒక రక్త దాతను నా రక్తాన్ని ఒక ప్రాణం కాపాడే శక్తి ఉంది అంటూ ఆయన ఆనందం వ్యక్తం చేశారు ఇప్పటి వరకు నేను స్వచ్ఛందంగా 47 సార్లు రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచాను. 18 సంవత్సరాలు దాటి ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్త దానం చేయాలని కోరారు చనిపోయాక మీ పిడికిలితో మట్టి పోయడంలో లేదు గొప్ప రక్తం అందక చావు బతుకుల్లో ఉన్నప్పుడు ఆ వ్యక్తికి నీ పిడికిలి బిగించి నీ రక్తాన్ని దానం చేసి బతికించేలా చేయడం గొప్ప రక్తదానం చేయండి సాటి వారికి బ్రతికించండి అంటూ మా ఈ ప్రయత్నం ప్రతి ఒక్కరిలో మార్పు తీసుకురావాలని ఎందరితో స్ఫూర్తి అవ్వాలని ఆశిస్తున్నామని అన్నారు హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ సెల్ నెంబర్ o91 7386546541

13.01_Thur-Tharanam 1-8.qxd 1/12/2024 7:43 PM Page 3



# ఘనంగా స్వామి వివేకానంద జయంతి




రాయచోటి జనవరి 12 తరణం ప్రతినిధి స్వామి వివేకానంద 161 వ జయంతి కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్ )ఆధ్వర్యంలో స్థానిక ప్రతిభ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు ఎం నరసింహులు అధ్యక్షత వహించగా, ఆరోగ్య భారతి సంఘటన కార్యదర్శి కుమారస్వామి గారు ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసమే కాకుండా ఉపాధ్యాయుల్లో దేశభక్తి,జాతీయ భావాలు నింపడం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ముఖ్యఅతిథిగా వచ్చిన కుమార్ స్వామి గారు మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవితం విద్యార్థులతో పాటు యువకులకు,ఉపాధ్యాయులకు అందరికీ మార్గదర్శమని భారత ఖ్యాతిని ప్రపంచ దేశాల్లో ఇనుమడింపజేసినటువంటి గొప్ప వ్యక్తిఅని,వారు ప్రతి అంశాన్ని తార్కికంగా ఆలోచించే నిర్ణయం తీసుకునే వారిని, వివేకానంద సందేశం అందరికీ మార్గదర్శమని,వారి సూక్తులు చదివితే ప్రతివారికి స్ఫూర్తి కలుగుతుందని అన్నారు.ఆపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రమణారెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవితం ప్రతి మానవాళికి ఆదర్శమని, వారు ఇచ్చిన సందేశం దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడినటువంటి జాతీయ నాయకులకి తారకమంత్రమైనదని పేర్కొన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులు పరశురామ్ గారు మాట్లాడుతూ విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి,సాంప్రదాయాలు పెంపొందించడం కోసం స్వామి వివేకానంద జీవితం చక్కగా ఉపయోగపడుతుందని వారి గురించి విద్యార్థులకు ఎక్కువ తెలియజేయాలని పేర్కొన్నారు.మరో జిల్లా గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు గారు మాట్లాడుతూ వివేకానంద ఏకసంతాగ్రాహిఅని చికాగోలో వారి ఇచ్చిన ప్రసంగం ఎప్పటికీ ప్రజల హృదయాల్లో గుర్తింపు ఉందని పేర్కొన్నారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేశ్వరావు గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం బలపేతం చేయడం కోసం కృషి చేయాలన్నారు.రాష్ట్ర కార్యదర్శి మధుమతి గారు మాట్లాడుతూ వివేకానంద జీతం పాఠ్యాంశంగా చేర్చాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆపస్ నాయకులు రామేశ్వర్,బాలాజీ,వెంకటేశ్వర్లు, మల్లయ్య, సుశీల,కృష్ణవేణి,మధు, శైలజ జిల్లా నాయకులు, మండల నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# జనసేన పార్టీ కార్యాలయానికి వెళ్లిన ఎపి పెన్షనర్స్ పార్టీ నాయకులు.

## సంక్రాతి పండగ సందర్బంగా వారికి సన్మానం. పెన్షనర్లు ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్.




మదనపల్లె జనవరి 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె పట్టణం లో జనసేన పార్టీ నాయకుల ను ఎపి పెన్షనర్స్ పార్టీ నాయకులు కలిశారు. శుక్రవారం స్థానిక బర్మా వీధి లోని జన సేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజునేయులు ను ఎపి పెన్షనర్స్ పార్టీ అన్నమయ్య జిల్లా తరపున కలవడం జరిగిందని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎన్. ముని గోపాల కృష్ణ తెలిపారు. ఇందులో ఎపి పెన్షనర్స్ పార్టీ మదనపల్లి అధ్యక్షులు మణికంఠ నారాయణ, జనరల్ సెక్రటరీ ఎన్ ముని గోపాల కృష్ణ, కోశాదికారి తిమ్మయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ మరియు గురునారాయణచారి లు వున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎపి పెన్షనర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సుబ్బరాయన్, రాష్ట్ర కార్యదర్శి పెద్దన్న గౌడ్ ల నాయకత్వం లో పెన్షనర్లు సమస్యలను జనసేన పార్టీ నాయకులు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. వాటిని పరిష్కారం చేయడానికి ఎవరైతే ప్రాధాన్యత ఇస్తారో వారి విజయానికి ఎపి పెన్షనర్స్ పార్టీ మద్దతును ఇస్తుందని తెలిపారు. ఈ సందర్బంగా జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజునేయులు స్పందిస్తూ సంక్రాతి పండగ సందర్బంగా సీనియర్ సిటిజన్స్ గా ఎపి పెన్షనర్స్ పార్టీ నాయకులను సన్మానించు కోవడం సంతోషం గా ఉందన్నారు. పెన్షనర్లు ప్రధాన సమస్యలను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.

# దొంగ ఓట్లనే నమ్ముకున్న వైసిపి తస్మాత్ జాగ్రత్త

**- కొణతాల వెంకటరావు**



(అనకాపల్లి.జనవరి12, తరణం ప్రతినిధి) బ్యూరోక్రాట్స్ వైసిపి కార్యకర్తలు లాగా కొంతమంది పనిచేస్తున్నారని,దానికి నిదర్శనంగా తిరుపతి పార్లమెంటు ఎన్నికల్లో ఆనాటి మున్సిపల్ కమిషనర్ గిరీషా 30 వేల ఓట్లు డూప్లికేట్ ఓట్లు తయారుచేసి వైసీపీకి లబ్ధి చేకూర్చారని,ఎన్నికల కమిషన్ ఆక్షేపించిందని,దాన్ని ఆసరాగా తీసుకొని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో 15 లక్షల దొంగ ఓట్లను జగన్ రెడ్డి ఆదేశాలతో వాలంటీర్లు ఎండిఓ లు బిఎల్ వోలు సహకారంతో నమోద చేయించారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు.ఇప్పటికే వైసీపీ ప్రభుత్వం పై ప్రజా వ్యతిరేకం పెరిగిపోతున్నందున,గతంలో దొంగ ఓట్లతో స్థానిక సంస్థలు ఎన్నికల్లో లబ్ధి పొందినట్లుగానే రానున్న ఎన్నికల్లో కూడా నవరత్నాలను నమ్ముకోకుండా దొంగ ఓట్లు పైనే ఆధారపడి మరోసారి అధికారం చేపట్టేందుకు కుట్రలు,కుతంత్రాలతో తెలుగుదేశం పార్టీ సానుభూతుల ఓట్లను తొలగిస్తూ తెలుగుదేశం పార్టీపై ఎదురు దాడి చేస్తూ ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదులు చేయడం చూస్తుంటే దెయ్యాల వేదాల వల్లించిన రీతిలో ఉందని వెంకటరావు అన్నారు. 2019 ఎన్నికల్లో సోషల్ మీడియాను ఉపయోగించుకొని తెలుగుదేశం ప్రభుత్వంపై పార్టీ నాయకుల పైన,కులాల్లో చిచ్చుపెట్టి,అబద్ధపు ప్రచారాలు చేసి ఎన్నికల్లో లబ్ధి పొందినట్లుగానే నేడు మరలా 2024లో వైసిపి సోషల్ మీడియా తెలుగుదేశం పార్టీపై దుష్ప్రచారం చేయడానికి 40 చానల్లో 200 ఇన్స్టా పేజీలు, పేటీఎం బ్యాచీలతో విష ప్రచారం చేయడానికి చంద్రబాబు,లోకేష్,పవన్ కళ్యాణ్ పై టార్గెట్ పెట్టారని, దీంతో పాటు మాజీ జర్నలిస్టులు నడిపే యూట్యూబ్ ఛానల్స్ తో డీల్ కుదుర్చుకొని వారికి వైసిపి సోషల్ మీడియా ఇంచార్జ్ సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు సజ్జల భార్గవరెడ్డి నాయకత్వం వహిస్తున్నారని వెంకటరావు మండిపడ్డారు. వైసిపి తెలుగుదేశం పార్టీ నాయకులు కుటుంబాలకు చెందిన మహిళలను వయస్సుతో సంబంధం లేకుండా నీచంగా మాట్లాడాలని ప్రోత్సహిస్తున్నారని వారి కుట్రలను తిప్పి కొట్టడానికి తెలుగుదేశం శ్రేణులు సిద్ధంగా ఉండాలని సోషల్ మీడియాలో తరచూ వైసిపి పోస్టులను గమనించి వాటిని తిప్పి కొట్టాలని,వైసిపి వైఫల్యాలను గ్రామస్థాయి నుండి విస్తృత ప్రచారం చేయాలని చోట మోటా నాయకులు చేస్తున్న భూ కబ్జాలు,అక్రమ ఇసుక రవాణా,గ్రావెల్ మట్టి మైను మద్యం నిషేధం గురించి, విద్యుత్ చార్జీల గురించి పెట్రోల్ డీజిల్ ధరల గురించి,ఆర్టీసీ చార్జీలు వంటి వాటిపై ఇంటింటా ప్రచారం నిర్వహించాలని,వైసీపీకి ఒక్క ఛాన్స్ ఇచ్చినందుకు రాష్ట్ర భవిష్యత్తు నాశనమైందని, యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోయారని,ప్రజలపై అప్పుల భారం నెట్టారని, ప్రభుత్వ ఆస్తులను భూములను బ్యాంకులకు తాకట్టు పెట్టారని పార్టీ శ్రేణులు గ్రామాల్లో పట్టణాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని వెంకటరావు కోరారు,విలేకరుల సమావేశంలో నోబుల్ టీచర్ గౌరవ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ పార్టీకి వెన్నుముక బీసీలు

**మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్**



నెల్లూరు జనవరి 12(తరణం బ్యూరో )తెలుగుదేశం పార్టీకి వెన్నుముక బీసీలు అని,వారితోనే పార్టీ అధికారంలోకి వస్తుందని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తెలిపారు.గూడూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో జయహో బీసీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పాల్గొని ఆయనను ఘనంగా సత్కరించారు. గూడూరు పట్టణంలోని గమళ్ళపాళెం ప్రాంతంలో ఏర్పాటై ఉన్న టిడిపి కార్యాలయంలో జయహో బీసీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి గూడూరు పట్టణ,గ్రామీణ మండలంలోని బీసీ నాయకులు హాజరయ్యారు.మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ను ఘనంగా సత్కరించారు.దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు,జ్యోతిరావు పూలే చిత్ర పటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.అనంతరం నాయకులు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ...చంద్రబాబు ఎక్కడైనా సభ నిర్వహిస్తే...ఆ వేదికపై బీసీలు ఎక్కువగా ఉంటారన్నారు.బీసీల ఓట్లతోనే పార్టీ అధికారం చేపట్టిందని గుర్తు చేశారు.వచ్చే ఎన్నికల్లో కూడా బీసీలు చంద్రబాబును ఆదరించాలని పిలుపు నిచ్చారు.ఇంకా మరికొందరు నాయకులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అద్యక్షుడు నరసింహ యాదవ్,నాయకులు గురువా రెడ్డి,బిల్లు చెంచురామయ్య,పులిమి శ్రీనివాసులు, ఇశ్రాయిల్ కుమార్,రహీం,లీలావతి,మునుస్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉత్తమ జాతీయ సేవా పథకం అవార్డు అందుకున్న డాక్టర్ పోల ఉమామహేశ్వరరావు




(విశాఖపట్నం.జనవరి12, తరణం ప్రతినిధి)డాక్టర్ వి.ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం అధికారిగా పనిచేస్తున్న డాక్టర్ పోల ఉమామహేశ్వరరావు ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో జరిగిన కార్యక్రమంలో కళాశాల విద్య కమిషనర్ డాక్టర్ పోల భాస్కర్, ఉన్నత విద్యాశాఖ జాయింట్ సెక్రెటరీ వెంకటపతిరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్ డాక్టర్ పి.అశోక్ రెడ్డి చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ జాతీయ సేవా పథకం అవార్డును తీసుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల విద్యా కమిషనర్ డాక్టర్ పోల ఉమామహేశ్వరరావును మెడల్,మెమెంటో,సర్టిఫికెట్ తో సత్కరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అధ్యాపకులు విద్యార్థులకు చదువును బోధించడమే కాకుండా సమాజ సేవలో పాల్గొనే విధంగా వారిని ప్రోత్సహించాలని ఉత్తమ సేవా పథకానికి ఎన్నికైన అధికారులు కోరారు.అదేవిధంగా ఈ సందర్భంగా డాక్టర్ పి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మరింత ఉత్సాహంతో ఈ సమాజ సేవ చేయడానికి నేను సిద్ధంగా ఉన్నానని,నాకు మరింత బాధ్యత పెంచిందని, విద్యార్థులు కూడా సమాజసేవ లొ నడిపించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ సేవా పథకం అవార్డు తీసుకున్న డాక్టర్ పాల ఉమామహేశ్వరరావు ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయ బాబు,అధ్యాపకులు యావన్మంది డాక్టర్ ఉమామహేశ్వర ను అభినందించారు.

# హిందూ, ముస్లిం ఐక్యత స్థాపన కోసం కృషి



రాజంపేట. జనవరి. 12 (తరణం ప్రతినిధి) హిందూ, ముస్లిం ఐక్యత స్థాపన కోసం కృషి చేద్దామని జై భారత్ జాతీయ ఉపాధ్యక్షుడు ఖాదీ జ్ఞాని వంశీ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎల్లాగడ్డలో ఎస్సీ పోరాట వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు పందికాళ్ళ జయరాం ఆధ్వర్యంలో హిందూ ముస్లిం ఐక్యత సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ముస్లిం ఐక్యత స్థాపిద్దామని, మతోన్మాదాల్ని మనదేశం నుండి తరిమేద్దాం అని పిలుపునిచ్చారు. మతం వేరు, మతోన్మాదం వేరు మత వేదికల నుంచి మతోన్మాదాన్ని తరిమికొడదాం, ఈ భారత దేశంలో హిందూ, ముస్లిం ఐక్యతను బలపరుద్దాం అని తెలియజేశారు.అలాగే రామ్ ప్రసాద్ బిస్మిల్,అష్ఫకుల్లా ఖాన్ చివరి కోరిక తీర్చడంలో మనందరం జై భారత్ తో కలసి పని చేయాలసిన అవసరం వుందన్నారు.ఎస్ సీ పోరాట వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు పందికాళ్ళ జయరాం మాట్లాడుతు దేశం నుండి మతోన్మాదుల్ని తరిమేద్దాం. అందరం కలిసి మెలిసి ఉందామని,జై భారత్ చేస్తున్నా కార్యక్రమాలల్లో పాల్గొనడం జరుగుతుందన్నారు.మహనీయుడు నడిచిన బాటలో నడుస్తామని అందరం కలిసికట్టుగా ఉందామన్నారు.ఈ సమావేశంలో జైభారత్ మతోన్మాద వ్యతిరేక సాహిత్య సమర్పనం మరియు జైహో హిందూ-ముస్లిం సమాఖ్యత పోస్టర్లు ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో యూనస్, హాజీజ్, యూసుఫ్, ఇమామ్,నౌహీర్,సుల్తాన్,యూనస్ హరి,రామకృష్ణ పాల్గొన్నారు.

# ఎపి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్ ను కలసిన బిసి యువ నాయకుడు చల్లా నాని



మదనపల్లె జనవరి 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్ మరియు ఏపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ను తంబళ్ళ పల్లి నియోజక వర్గ జిల్లా బిసి నాయకులు చల్లా నాని కలవడం జరిగింది. శుక్రవారం ఈ సందర్బంగా అయన స్పందిస్తూ తాను కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి ముఖ్య ఉద్దేశం రాహుల్ గాంధీ ని దేశ ప్రధానిని చేయడం కోసమే నన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తంబళ్ళ పల్లి నియోజక వర్గంలో అత్య ధికంగా వున్న బిసిలను కాంగ్రెస్ పార్టీకి దగ్గర చేసి పార్టీ బలో పేతానికి తనకున్న పరిచయాలతో కృషి చేస్తానని వారికి చెప్పడం జరిగిందన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీలో రాబోయే రోజుల్లో యువతకు ప్రధాన పాత్ర ఉండబోతుందని నమ్మకం కలుగుతుందని, యువతకి ఉన్నత స్థానాన్ని రాహుల్ గాంధీ కల్పిస్తారని విశ్వాసం వ్యక్తం చేయడం జరిగింది.

# కేంద్ర పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**- మైదుకూరు భాజపా ఇన్చార్జి మాచనూరు సుబ్బరాయుడు**




బ్రహ్మంగారి మఠం, జనవరి 12(తరణం విలేఖరి) : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మైదుకూరు భాజపా ఇంచార్జ్ మాచనూరు సుబ్బరాయుడు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చౌదరివారి పల్లె, గొడ్లవీడు గ్రామ పంచాయతీల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర పై గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి అధికారులు మరియు భాజాపా నాయకులు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గొడ్లవీడు సర్పంచ్ చెన్నకృష్ణా రెడ్డి, ఈఓపిఆర్డి జాన్ కెనడి, వెలుగు ఏపీఎం జయప్రకాష్, మండల బిజెపి అధ్యక్షుడు చంద్ర ఓబుల్ రెడ్డి, చంద్రకాంతం ఈశ్వరయ్య, వజ్రాల బ్రహ్మయ్య తో సహా అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన తోనే మార్పు సాధ్యం

## నియోజకవర్గ ఇన్చార్జ్ మలిశెట్టి వెంకటరమణ



సుండుపల్లి జనవరి 12 తరణం విలేకరి రాజంపేట నియోజకవర్గం సుండుపల్లి మండలం సుండుపల్లి పంచాయతీలోని పలు గ్రామాలలో పత్తివాళ్లపల్లి, కట్టకిందపల్లి, ఈడికిపల్లి, రెడ్డివారిపల్లె, పెద్ద బలిజపల్లి లలో 138వ రోజు పవన్ అన్న ప్రజా బాట కార్యక్రమాన్ని రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ ఆదేశాల మేరకు సుండుపల్లె వీర మహిళ సుగుణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తూ,వాటిని ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ, జనసేన తోనే మార్పు సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య అన్నారు. మండలంలోని ప్రజలు జనసేన తెలుగుదేశం పార్టీకి ప్రజలు నీరాజనాలు అర్పిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజలు జగన్ మోహన్ రెడ్డి పరిపాలన విసుగెత్తి ఎన్నికలు ఎప్పుడొస్తాయా అని ఎదురు చూస్తున్నారన్నారు.రాబోయే ఎన్నికల్లో జనసేన టిడిపిపార్టీ మద్దతుదారున్ని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య, జనసేన నాయకులు భాస్కర పంతులు,చౌదయ్య, పోలిశెట్టి శ్రీనివాసులు, కిషోర్ ,జనసేన వీర మహిళలు రజిత, సుగుణమ్మ, లక్ష్మమ్మ, శిరీష, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

## ప్రతి ఒక్కరూ పండగను ఆనందంగా జరుపుకోవాలి

## అతికారి కృష్ణ, దినేష్, సుంకర శ్రీనివాసులు



సిద్ధవటం జనవరి 12 (పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) మండల కేంద్రమైన సిద్ధవటంలోని దిగువపేట శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం హైస్కూలు ప్లే గ్రౌండ్ నందు సంక్రాంతి సంబరాల్లో భాగంగా అధికారి రోశమ్మ జ్ఞాపకార్థం రాజంపేట నియోజకవర్గ జనసేన నేతలు అతికారి వెంకటకృష్ణ,అతికారి దినేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ పోటీలకు సిద్ధవటం,ఒంటిమిట్ట మండలాల నుంచి 167 మంది మహిళలు ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కడప జనసేన పార్టీ ఇంచార్జ్ సుంకర శ్రీనివాసులు హాజరయ్యారు.న్యాయ నిర్నేతలుగా యోగివేమన యూనివర్సిటీ లలిత కళల విభాగం ప్రొఫెసర్లు చెంద్రాయుడు, వాసవి,సునీతలు హాజరై విజేతలను ఎంపిక చేయడం జరిగింది.మొదటి విజేతగా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామానికి చెందిన విజయలక్ష్మి రూ.30 వేలు ద్వితీయ విజేత విజయశాంతి రూ.20 వేలు తృతీయ బహుమతి సువర్ణ,లక్ష్మి రూ.10 వేల రూపాయలను నగదును అందజేశారు.పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.గెలుపొందిన విజేతలను అతికారి కుటుంబం అభినందించారు.ఈ సందర్భంగా అతికారి కృష్ణ మాట్లాడుతూ,ఈ సంక్రాంతి ముగ్గుల పోటీలకు సిద్ధవటం,ఒంటిమిట్ట మండలాల నుండి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం చాలా సంతోషకరమన్నారు.ఈ ముగ్గుల పోటీలకు వచ్చేసిన అన్నదమ్ములకు,అక్క చెల్లెమ్మలకు,అవ్వా తాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే కాలంలోఏడుకొండల స్వామి అనుగ్రహిస్తే జనసేన పార్టీ తరపున పోటీ చేయడానికి అధికారి కుటుంబం నుండి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. నా ఊపిరి ఉన్నంతవరకు సిద్ధపటం మండల ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు.నియోజకవర్గ ప్రజలందరూ సంక్రాంతి పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.దినేష్ మాట్లాడుతూ,హిందువుల పెద్ద పండుగ అయిన సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలన్నారు.ఈ పోటీలలో గెలుపోటములు సమానమేనన్నారు.జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామన్నారు.రాబోయే ఎన్నికల్లో టిడిపి జనసేన పార్టీ కూటమిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.పవన్ కళ్యాణ్ను ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.జనసేన జిల్లా అధ్యక్షుడు సుంకర శ్రీనివాసులు మాట్లాడుతూ,గ్రామాలలో పట్టణాలలో బంధుమిత్రులు పండగ ఈ సంక్రాంతి పండుగని అన్నారు. రాష్ట్రంలో వైసిపి పాలనను అంతమందించాలంటే టిడిపి జనసేన కూటమిలను బలపరచాలన్నారు.రాబోయే ఎన్నికల్లో టిడిపి జనసేన పార్టీలు ఘన విజయాన్ని సాధిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వైసిపి అరాచక పాలనకు సమర గీతం పాడే రోజులు దగ్గర పడ్డాయన్నారు.ఈ కార్యక్రమంలో కడప జిల్లా మాజీ తెలుగు యువత ఉపాధ్యక్షుడు పుప్పాల వెంకటసుబ్బయ్య,సిద్ధవటం సర్పంచ్ పవనాసి నాగరాణి సర్పంచ్ ప్రతినిధి ఓబులయ్య, ఎన్నారై చలపాటి చంద్ర,జనసేన నాయకులు చిన్న వెంకటయ్య,ఉపసర్పంచ్ హిదాయతుల్లా,మునిస్వామి, జగన్, నాగేంద్ర, మైనార్టీ సోదరులు బాబి, గౌస్ బాషా, మహబూబ్ బాషా మౌలాలి, బీగాల సుబ్రహ్మణ్యం,విజయ్, గంగయ్య జనసేన యువ నాయకుడు పసుపులేటి కళ్యాణ్,పోలిశెట్టి శ్రీనివాసులు,మోడం నాగరాజు, జనసేన పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జాతికి చేసిన సేవలు గురించి రాబోయే తరాలు యువతకి ఆదర్శం..

## జాయింట్ కలెక్టర్ కుర్మానాద్
## జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ



నెల్లూరు జనవరి12(తరణం బ్యూరో )భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జాతికి చేసిన సేవలు గురించి రాబోయే తరాలు తెలుసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 19న విజయవాడలో సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణ సందర్భంగా జన్ భగీరధి కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం నగరంలోని వి ఆర్ సి సెంటర్ నుండి గాంధీ విగ్రహం వరకు ఏర్పాటుచేసిన మానవహారం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.తొలుత నగర మేయర్ పొట్లూరి స్రవంతి, జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మనాద్, మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్, వివిధ శాఖల ఉన్నతాధికారులు వెంటరాగా జడ్పీ చైర్ పర్సన్ విఆర్సి కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జై భీమ్ నినాదాలతో వి ఆర్ సి సెంటర్ మార్మోగింది. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, యువత పెద్ద ఎత్తున పాల్గొన్న మానవహారం చూపరులను ఆకట్టుకుంది.అనంతరం జడ్పీ చైర్ పర్సన్ అరుణమ్మ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ఈనెల 19న విజయవాడలో సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరిస్తున్నారన్నారు. ఇటువంటి మానవహారాలు ఏర్పాటు చేయడం వలన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణం ద్వారా భారత జాతికి అందించిన సేవలు గురించి రాబోయే తరాలు, యువత తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు.నగర మేయర్ పొట్లూరి స్రవంతి మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని రాష్ట్ర నలువైపులా వ్యాపించే విధంగా విజయవాడలో సామాజిక న్యాయ మహా శిల్పం ఏర్పాటు చేస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి తమ ధన్యవాదాలన్నారు. గ్రామ స్వరాజ్యం కోసం అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రాష్ట్రంలో సంపూర్ణంగా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కి దక్కుతుందన్నారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కూర్మనాద్ మాట్లాడుతూ.. ఈనెల 19న విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్న సందర్భంగా ఈనెల 8 నుండి 19 వరకు జన్ భగీరధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అంబేద్కర్ జీవిత పాఠాలు అందరూ తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ ప్రజాస్వామ్య దేశంగా భారతదేశంకాంతులీనుతున్నదన్నారు. ఆదేశిక సూత్రాలు ద్వారా లిఖితపూర్వక రాజ్యాంగాన్ని అందించిన ఘనత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సొంతమన్నారు. ప్రజలచే, ప్రజల కోసం ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధుల ద్వారా రాజ్యాంగాన్ని అమలు చేసుకోగలిగిన గొప్ప స్ఫూర్తి ఉన్నదన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పెద్ద ఎత్తున యువతీ యువకులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడ్డ ఎమ్మెల్సీ మెరిగా మురళీధర్

## ఎమ్మెల్యే వరప్రసాద్ రావు
## స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్
## పొనక దేవసేనమ్మ

నెల్లూరు జనవరి 12(తరణం బ్యూరో )వైకాపా అభివృద్ధికి కృషి చేసే నాయకులు,కార్యకర్తలు అందరూ కోరుకున్న ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ను నియోజకవర్గ ఇన్ చార్జిగా నియమించాలని తాను కూడా సీఎం జగన్మోహన్ రెడ్డిని కోరానని ఎమ్మెల్యే వరప్రసాద్ రావు తెలిపారు.గూడూరు పట్టణంలోని సొసైటీ ప్రాంతంలో ఉన్న నివాసంలో ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు.వీరి వెంట స్వచ్ఛఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ,ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి తదితరులు కూడా ఉన్నారు.గూడూరు పట్టణంలోని సొసైటీ ప్రాంతంలో ఉన్న ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే వరప్రసాద్ రావును ఎమ్మెల్సీ మరియు వైకాపా నియోజకవర్గ ఇన్ చార్జి మేరిగ మురళీధర్ మర్యాద పూర్వకంగా కలిశారు.వీరితో పాటు స్వచ్ఛఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ,ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి తదితరులు కూడా ఉన్నారు.కొద్దిసేపు వారు రాజకీయాలు,తదితర అంశాలపై చర్చించారు.అనంతరం మేరిగ మురళీధర్ ను సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరప్రసాద్ రావు మాట్లాడుతూ..పార్టీకోసం మురళి ఎంతో కష్టపడి పనిచేశారన్నారు.గత ఎన్నికల్లో పలు కారణాలవల్ల టికెట్ రాలేదని,ప్రస్తుతం నాయకులు,కార్యకర్తలు కోరిన విధంగాను,తాము




ఆశించినట్లు ఆయనను సమన్వయకర్తగా సీఎం జగన్మోహన్ రెడ్డి నియమించారని వివరించారు.స్వచ్ఛ ఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ...అందరూ కోరిక మేరకు మేరిగ మురళీధర్ కే ముఖ్యమంత్రి సమన్వయకర్త బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందన్నారు.ఎమ్మెల్యే వరప్రసాద్ రావు ఎన్నో అభివృద్ధి పనులు చేశారని కొనియాడారు.ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎ.ఎం.సి చైర్ పర్సన్ యమునమ్మ,పార్టీ నాయకులు బోమిడి శ్రీనివాసులు,మురళి,గోపాల్ యాదవ్,ముని,సురేష్ రెడ్డి, హాషీమ్, రమేష్,యోగి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి వివేకానంద చేసిన సేవలు స్ఫూర్తిదాయకం

## - ఎంపీ డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి



(అనకాపల్లి.జనవరి12, తరణం ప్రతినిధి) స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ దరి వివేకానంద సమావేశ మందిరంలో శుక్రవారం శ్రీ స్వామి వివేకానంద 161,వ జయంతి ఉత్సవాలను అనకాపల్లి ఎంపీ డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి విష్ణుమూర్తి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వివేకానంద చిత్రపటానికి డాక్టర్ సత్యవతి విష్ణుమూర్తి దంపతులు ముఖ్య అతిథులుగా విచ్చేసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ సత్యవతి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. దీనిలో భాగంగా ఇక్కడి వివేకానంద సమావేశ మందిరంలో వివేకానంద జయంతోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.వేదాంత,యోగ, తత్వశాస్త్రాలతో సమాజంపై అత్యంత ప్రభావం చూపిన ఆధ్యాత్మిక గురువు శ్రీ స్వామి వివేకానంద అన్నారు..భారత ప్రపంచానికి కర్మయోగాన్ని, పాశ్చాత్య ప్రపంచానికి జ్ఞాన యోగాన్ని మార్గదర్శనం చేసిన మహా మనిషి వివేకానంద అని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ పయనించాలని సూచించారు. భరతమాత,భారతీయత గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు నరేంద్రుడని వెల్లడించారు.. ప్రపంచానికి వివేకానంద చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని తెలిపారు.సేవా భావమే సాటివారి బాధలను తొలగిస్తుందని ప్రపంచానికి ఆయన చాటి చెప్పారన్నారు. ఆయన ప్రబోధాలు అందరికీ ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా వైసీపీ పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకి రామరాజు,వైసిపి జిల్లా కార్యదర్శి జాజుల రమేష్ లు విచ్చేశారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి జానకిరామరాజు మాట్లాడుతూ మనిషిని మనిషీ గా ఉన్నత స్థితికి తీసుకెళ్లే భావమే మతం అని వివేకానంద ప్రబోధించారన్నారు.అది సర్వతోముఖ వికాసానికి దోహదపడుతుందని వివరించారని తెలిపారు. వివేకానంద చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలన్నారు.జాజుల రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించుకోవాలని,స్వసక్తి పై ఆధారపడితేనే భారతదేశం ప్రగతిని సాధిస్తుందని యువతకు చాటి చెప్పిన మహోన్నతుడు స్వామి వివేకానంద అన్నారు.ఆయన ప్రబోధాలు, ప్రపంచానికి చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు.అనంతరం విశిష్ట అతిథులుగా విచ్చేసిన మందపాటి జానకిరామరాజు, జాజుల రమేష్ లను జాతీయ యువజన దినోత్సవం పరిష్కరించుకొని డాక్టర్ సత్యవతి విష్ణుమూర్తి దంపతులు దుస్సాలువ కప్పి ఘనంగా సత్కరించారు. జ్ఞాపికలను బహుకరించారు. కార్యక్రమంలో విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఏపీడీ దొరబాబు,జిల్లా స్కిల్ డెవలప్మెంట్ మేనేజర్ చాముండేశ్వరరావు, పంచాయితీ రాజ్ ఎస్సీ వీరు నాయుడు,డి ఈ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపిపిఎస్టిఎఫ్ అన్నమయ్య జిల్లా కార్య వర్గాన్ని అభినందించినజిల్లా విద్యా శాఖ అధికారి

## శ్రీ రామ పురుషోత్తం.
## ఆంధ్రప్రదేశ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం
## జిల్లా నూతన కార్యవర్గం.

మదనపల్లె జనవరి 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఏపిపి ఎస్టిఎఫ్ అన్నమయ్య జిల్లా కార్య వర్గాన్ని జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీ రామ పురుషోత్తం అభినందించారు. ఆంధ్రప్రదేశ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం అన్నమయ్య జిల్లా నూతన కార్య వర్గాన్ని అన్నమయ్య జిల్లా డీఈఓ శ్రీ రామ పురుషోత్తం ను, మరియు డివైఓ వరలక్ష్మి ని, డిసిసిబి చైర్మన్ నాగ ముని రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఏపీపీఎస్టీఎఫ్ క్యాలెండర్ మరియు డైరీని ఆవిష్కరించడం జరిగింది. ఈ డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న అధికారులు జిల్లా వ్యాప్తంగా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పాఠశాలల్లో మరియు పిల్లల్లో సృజాత్మక ఆలోచనలు కలిగించే విధంగా కృషి చేయాలని అందులకు తమ వంతు సహకారం అందిస్తామని డిఈఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం అధ్యక్షులు ఎం భాస్కరన్, సెక్రటరీ ప్రకాష్ రెడ్డి , గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు, ఆర్థిక కార్యదర్శి పి ఎల్ ఎన్ శాస్త్రి , జాయింట్ సెక్రెటరీ జగన్మోహన్ రెడ్డి, అలాగే ఇతర కార్యవర్గ సభ్యులు రామయ్య, అరవింద్ రెడ్డి, పాల్గొన్నారు. జిల్లాలో భౌతిక



రసానికి శాస్త్రంలో వినూత్నమైన హాండ్స్ ఆన్ ఎక్స్పీరియన్స్ మరియు మేక్ యువర్ ఓన్ ల్యాబ్ వర్క్ షాప్స్ నిర్వహించడం, పిల్లలకు పదవ తరగతిలో సులభంగా పాస్ కావడానికి అవసరమైనటు వంటి హ్యాండ్ బుక్స్ తయారు చేయడం మరియు శాస్త్ర విజ్ఞాన ఉపాధ్యాయులకు ఫీల్డ్ ట్రిప్స్ ఏర్పాటు చేయడం వంటి వినూత్నమైన కార్యక్రమాలను జిల్లాలో చేపట్టనున్నట్లు ఫోరం సభ్యులు తెలియ జేశారు. ఈ కార్యక్రమం డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ ఓబుల్ రెడ్డి సమన్వయం చేయడం జరిగింది.

13.01_Thur-Tharanam 1-8.qxd 1/12/2024 7:43 PM Page 5



# రాయదుర్గం యాదవ సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న

## బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, జనవరి 12 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాలెండర్ ఆవిష్కరణలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా భేరి రామచంద్ర యాదవ్ క్యాలెండర్ ఆవిష్కరించి ఈ సంవత్సరం దేశ ప్రజలందరికీ మంచి జరగాలని అందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని అన్నారు. బీసీలంతా ఐక్యమై రాజ్యాధికారం దిశగా మన హక్కులు సాధించుకునే దిశగా సాగాలని అన్నారు. రాయదుర్గం యాదవ సంఘం శేరిలింగంపల్లి లో ఆదర్శంగా నిలిచిందని సంఘంలో ప్రతి ఒక్కరు అంజిమాన్ చిట్టి ప్రతినెల నిర్వహించి ఐక్యతకు చాటుతున్నారని యాదవ అభివృద్ధి కోసం యాదవ్ సంఘం కృషి చేస్తుందని అన్నారు. యాదవ్ సంఘం అధ్యక్షుడు అప్పల కృష్ణ యాదవ్ వాళ్ళ నాన్న పేరు మీద సుమారుగా మూడు లక్షల రూపాయల టెంట్ హౌస్ సామాను యాదవులకు, అన్ని వెనుకబడిన కులాలందరికి కూడా ఫ్రీగా టెంట్ హౌస్ సామాన్లు అన్ని శుభకార్యాలకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. సంఘం సభ్యుల నిరుపేదలు ఎవరైనా సరే ఏ సమస్య వచ్చినా సంఘం అన్ని విధాల వారికి సంఘం కృషి చేస్తుందన్నారు. ఈ సంఘం ఐక్యమత్యంతో అందరూ కూడా సంఘం అభివృద్ధికి కృషి చేయాలని భేరి రామచంద్ర యాదవ్ అన్నారు. సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సంఘం సభ్యులు అందరూ ఐకమత్యంగా సేవా కార్యక్రమాలు చేయడంతో సంఘం సభ్యులను భేరి రామచంద్ర యాదవ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం యాదవ సంఘం అధ్యక్షులు అప్పాల కృష్ణ యాదవ్, ఉపాధ్యక్షులు అల్లాడి యాదయ్య యాదవ్, నాగపురి కృష్ణ యాదవ్, గోదా సుధాకర్ యాదవ్, మెట్టు ప్రవీణ్ యాదవ్, నాగపురి అశోక్ యాదవ్, నాగపురి మహేష్ యాదవ్, బండ ప్రవీణ్ యాదవ్, దానబోయిన సాయికిరణ్ యాదవ్, అత్తెన రాజేష్ యాదవ్, బండ ప్రభాకర్ యాదవ్, అందెల సత్యనారాయణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ౨౦ కేసులో ప్రమేయమున్న వ్యక్తిని అరెస్టు చేసిన..మాదాపూర్ జోన్ డిసిపి







శేరిలింగంపల్లి, జనవరి 12 (తరణం ప్రతినిధి):సైబరాబాద్ పరిధిలోని మియాపూర్, చందానగర్, గచ్చిబౌలి కేపిఎచ్ బి పోలీస్ స్టేషన్ పరిధిలో 20 కేసుల ప్రమేయం ఉన్న ఒక వ్యక్తిని మియాపూర్ పోలీస్ లు పట్టుకొగ మాదపూర్ డిసిపి మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. కాలనీలో రాత్రిపూట ఎచ్.బి. పోలీసులు రాత్రి పూటా మియాపూర్ అర్.టిసి కాలనీలో దొంగతనం చేసి వస్తుండగా అనుమానంతో పట్టుకొని విచారించగా పూర్తి గా 20 నేరాలు చేసినట్టుగా ఒప్పుకున్నాడు బబ్బాడి అభిలాష్ అనే యువకుడు 26 తులాల బంగారం, మూడు వందల గ్రాముల వెండి, ద్విచక్ర వాహనాలు రెండువాటి విలువ పదహారు లక్షలు స్టీల్ బోల్ట్ కట్టర్ నిందితుడు దొంగిలించాడు. ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లా కడకల మండలం చెందిన విక్రమపురం గ్రామం వాసి ఇవకుడు కెపి. ఏచ్.బి. పరిధిలో నివసిస్తు విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించే ఆలోచన తోటి పలు దొంగతనాలు చేసినట్టుగా ఒప్పుకున్నాడు, భద్రత లేని ఉన్న అపార్ట్మెంట్లను మాత్రమే పగలు వచ్చి ఎంపిక చేసుకొని అతను అపార్ట్మెంట్ లో ఎవరైనా అతని గుర్తింపు గురించి అడిగితే అతను స్విగ్గి డీలర్ బాయ్ అని వారికి తెలుపుతాడు అతను తాళాలు వేసి ఉన్న ఇళ్లను మాత్రమే ఎంపిక చేసుకొని, సెంట్రల్ లాక్ చేయబడిన ఇళ్లను స్టీల్ బోర్డు కట్టర్ తో సహాయంతో తాళం విరగొట్టిన తాళం తన వెంటగా తీసుకెల్లే వాడు అని నేరాలకు పాల్పడుతున్నాట్లు అతను ఒప్పుకున్నట్లు తెలిపారు. గతంలో నిందితుడు 20 కేసులు ఉన్నట్లు స్వయంగా ఒప్పుకున్నట్టు మాదాపూర్ డిసిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ మాదాపూర్ నరసింహారావు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం ప్రేమ్ కుమార్, ఎస్ హెచ్ ఓ మియాపూర్ బి.కాంతారెడ్డి, డిటెక్టివ్ ఇన్ పెక్టర్ మాల్సూర్, డిఎస్ఐ హెచ్ సి శ్రీకాంత్, పిసి ఎస్ ప్రేమ్ కుమార్, పుల్య నాయక్, సుభాష్ చంద్రబోస్, ప్రతాపరెడ్డి, గోవర్ధన్, సురేందర్, సాయి, వరుణ్, డబ్ల్యు పిసి స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# జీఓ ౫౨ను దుర్వినియోగం చేస్తూ ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం

## చేసిన అధికారులు, వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని వినతి..కార్పోరేటర్ గంగాధర్ రెడ్డి





శేరిలింగంపల్లి, జనవరి 12 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం, మండల పరిధిలోని నానక్ రాంగూడ సర్వే నెంబర్ 149లో ప్రభుత్వ రికార్డుల ప్రకారం 82 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉన్నది. గత ప్రభుత్వ హయాంలో పేదల కోసం తీసుకువచ్చిన జీఓ నెంబర్ 59ను దుర్వినియోగం చేస్తూ పల్లపు సురేందర్, మాధవిలతతో పాటు ఇంకొందరు అక్రమార్కులు సర్వే నెంబర్ 82లో ఎలాంటి ఇళ్ల నిర్మాణాలు లేకున్నా, విద్యుత్, నల్లా బిల్లుల లాంటివి లేకుండానే జీఓ నెంబర్ 59 కింద దరఖాస్తులు చేసుకుని కోట్లాది రూపాయల ప్రభుత్వ స్థలాన్ని పొందిన వ్యక్తులపై, ఎలాంటి విచారణ లేకుండానే ప్రభుత్వ ఆస్థులను కట్టబెట్టిన అప్పటి తహశీల్దార్ శ్రీనివాస్ రావు, సీనియర్ అసిస్టెంట్ ప్రాంక్లిన్, ఇతర అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ప్రభుత్వ ఆస్తులను, ప్రజాధనాన్ని కొల్లగొట్టిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మనవి చేస్తున్నాము. ఈ ఒక్క సర్వే నెంబర్ లోనే కాకుండా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని మిగతా ప్రభుత్వ సర్వే నెంబర్లలో అన్యాక్రాంతం అవుతున్న భూములను కాపాడడంతో పాటు కబ్జాలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

## పాల్గొన్న గోదావరి అంజిరెడ్డి



పఠాన్ చేరు, జనవరి 12 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని భారతి నగర్ డివిజన్ లో స్వామి వివేకనంద యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన వివేకానంద 161 వ జయంతి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..యువత స్వామి వివేకానంద అడుగు జాడల్లో నడవాలని ఆయన చేసిన దేశ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి, రామచంద్రపురం డివిజన్ కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్, రామచంద్రపురం సిఐ నరేందర్ రెడ్డి, ఎస్సై శశిధర్, ఆర్ఎస్ఎస్ నాయకులు శంకర్, రవీంద్ర చారి, స్వామీజీలు, నంద రెడ్డి, రామచంద్రపురం, భారతీ నగర్ డివిజన్ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి వేంకటేశ్వర ఆలయంలో నేడు గోదారంగనాయకుల కల్యాణోత్సవం



ఖానాపూర్ జనవరి 12(తరణం బ్యూరో)సమస్త ఖానాపూర్ హిందూ బంధువులకు శ్రీలక్ష్మి వెంకటేశ్వర దేవస్థానములో ధనుర్మాసవ్రతమహోత్సవ కార్యక్రమాలల్లో భాగంగా శనివారము ఉదయము 10 గంటలకు గోదారంగనాథస్వామి కళ్యాణము నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు అడిదేల రాజన్న ,కమిటీ సభ్యులు తెలిపారు ప్రత్యేక ప్రతి ఏటా అత్యంత వైభవంగా వేద పండితులు చక్రపాణి వాసుదేవా చార్యుల ఆశీస్సులతో ఆలయ పండితులు చక్రపాణి డాక్టర్ నరసింహమూర్తి ప్రసన్నాంజనేయ పండితులు నిమ్మగడ్డ సందీప్ శర్మ నాగరాజు శర్మ ల ఆధ్వర్యంలో శ్రీ గోదారంగనాధుల కళ్యాణం నిర్వహించ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు తీర్థ ప్రసాదాలతో పాటు భక్తులకు మహాఅన్నదాన ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ తెలిపింది. సోమవారము 15 న మకరసంక్రమణము సందర్భంగా సంక్రాంతి ఉత్సవ కార్యక్రమములు నిర్వహించడం జరుగుతున్నదని ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో తప్పక పాల్గొని.శ్రీ వెంకటేశ్వర స్వామి కృపకు పాత్రులు కావాలని కోరుతున్నారు

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన.. రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి, జనవరి 12 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ గచ్చిబౌలి డివిజన్, దర్గా గ్రామంలో బిజెవై యం నాయకులు అమర్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..స్వామి వివేకానంద జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన అమర్ యాదవ్, వారి మిత్రులు, బీజేపీ నాయకులు అభినందించారు. ఆ రోజు లోనే యువకులు సామాజికంగా, రాజకీయంగా దేశం ఎదుగుదలలో ఎలా ఉపయోగపడతారో చెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని కొనియాడారు. నమ్మకాన్ని వీడొద్దు భయాన్ని వదిలేయండి భయమే పెద్ద పాపం మందలో ఉండకు వందలో ఒక్కడిగా ఉండటానికి ప్రయత్నించు, ఇలా రోజూ వినే ఎన్నో గొప్ప వాఖ్యాలు ఇప్పటికీ ఎంతోమంది యువతకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయన్నారు. మన దేశాన్ని, మన రాష్ట్రాన్ని, మన ఊరుని, మన వాడను ప్రగతి పథంలో నడిపించాలని నడుం బిగించి నడవడానికి, ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి, పౌరుల కోసం పోరాడడానికి, అన్యాయాన్ని ఎదిరించడానికి యువత సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, వివిధ మోర్చల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# పాపిరెడ్డి నగర్ లో ఘనంగా పీజే ఆర్ జయంతి వేడుకలు

## పాల్గొన్న బద్దం కొండల్ రెడ్డి





శేరిలింగంపల్లి, జనవరి 12 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని లింగంపల్లి డివిజన్ పరిధిలో గల పాపిరెడ్డి నగర్ లోని స్వర్గీయ పి.జనార్ధన్ రెడ్డి 72 జయంతి పురస్కరించుకొని పిజె ఆర్ విగ్రహంనికి పూలమాల వేసి నివాళులు అరిపించారు. ఈ సందర్భంగా బద్దం కొండల్ రెడ్డి మాట్లాడుతూ..పిజె ఆర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ అధ్యక్షులు, కాలనీ వాసులు, వార్డ్ మెంబర్ రాంబాబు, కే.లింగారెడ్డి, కే.రమేష్, సిహెచ్ వేణుగోపాల్ రెడ్డి, ఎం కొండల్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వర్ధంతిని విజయవంతం చేయండి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకులు కొండాజిసాయి ప్రసాద్

ఖానాపూర్ జనవరి 12(తరణం బ్యూరో) జనవరి 18 న .ఉదయం 11 గంటలకు స్వర్గీయ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతిని విజయవంతం చేయాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘ అధ్యక్షులు కొండాది సాయి ప్రసాద్ ప్రకటనలో కోరారు వర్ధంతి నిర్మల్ జిల్లాఖానాపూర్ పట్టణంలో నివిద్యానగర్ ఎన్టీఆర్ చౌక్ వద్ద జరగుతుంది అని అన్నారు ఎన్టీఆర్ అభిమాన సంఘం ఎన్టీఆర్ అభిమానులు కార్యకర్తలు ప్రజలు పార్టీలకతీతంగా చేయబోయే ఈ కార్యక్రమానికి అందరూ పాల్గొనలని తెలిపారు

# మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిసి, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరిన

## శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, జనవరి 12 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని శేరిలింగంపల్లి అభివృద్ధి విషయమై మర్యాద పూర్వకంగా కలిసిన శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదరేశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో పలు ప్రాంతాలలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను మంత్రి కితెలియచేసారు. మంత్రి సానుకూలంగా స్పందించి, తొందర లోనే సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత జిల్లా మంత్రి పర్యవేక్షణలో నిధులు మంజూరు చేస్తామని, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జ్ లను సమన్వయ పరుస్తూ ముందుకు సాగుతామని మంత్రి తెలిపారు.

# చెరువులు అక్రమనకు గురికాకుండా సంరక్షించుకోవాలి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్

నిర్మల్ జనవరి 12(తరణం బ్యూరో) నిర్మల్ జిల్లాలో గల చెరువులను సరస్సులను అక్రమనకు గురికాకుండా సంరక్షించుకోవాలని నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శాఖ కిషోర్ కుమార్ అన్నారు సరస్సు రక్షణకమిటీ సమావేశం శుక్రవారం రెవెన్యూ ఛాంబర్ లో కమిటి సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ చెరువుల పరిరక్షణ కమిటీ లో అడిషనల్ ఎస్పీ, అర్ డి వో ఇరిగేషన్ ఇ ఇ డి ఇ సర్వెలాండ్, మున్సిపల్ కమిషనర్ లు ఉంటారని అన్నారుఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న చెరువులు ఆక్రమణకు గురికాకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకుఈ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఆన్నారు.జలవనరుల కు అధిక ప్రాధాన్యతనిస్తూ వాటి పరిరక్షణ కోసం అదనపు కలెక్టర్ రెవెన్యూ నేతృత్వం లో కమిటి సభ్యులతో కలిసి చెరువులను పరిశీలించి వాటి ఎఫ్ టి ఎల్, సర్వే నెంబర్లను గుర్తించి నివేదిక సమర్పించడం జరుగుతుందని తెలిపారు.ఆక్రమణలకు అడ్డుకట్ట వేసేందుకు పోలిస్ శాఖ సహకారం తో చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. దీనికి జిల్లాలో గల చెరువులు కుంటల ప్రాంతంలో అక్రమ గురైతే రెవెన్యూ శాఖకు పోలీస్ శాఖ సహకరించాలని కోరారుఇప్పటికే రెండు కేసులు నమోదయ్యాయని, ఎవరైన బఫర్ జోన్ పరిధిలో గల చెరువులను ఆక్రమిస్తే క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ సందర్భంగా అధికారులకు తగు సూచనలు సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో డి ఎస్ పి పోలీస్ అదికారి గంగాధర్, అర్ డి వో రత్న కళ్యాణి, ఈ ఈ ఇరిగేషన్ రామారావు, ఏడి సర్వెలాండ్ సుదర్శన్, కడెం ఈ ఈ, మున్సిపల్ కమిషనర్ సి ఎన్ రాజు, కడెం, నిర్మల్ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



## ఇనుపకంచెలో తల ఇరుక్కొని రెండు గంటల పాటు ఇబ్బంది పడ్డ బాలుడు.



అల్లాదుర్గం( తరణం విలేఖరి) జనవరి 12.ఇనుప కంచెలో బాలుడి తల ఇరుక్కొని రెండు గంటల పాటు ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడు. మెదక్ జిల్లా మండల కేంద్రమైన అల్లాదుర్గం ఐబి చౌరస్తా ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద సైడ్ ఇనుప కంచెలో ప్రయాణికులలోని ఓ బాలుడి తల ఇరుక్కుపోయి నరకయాతన పడ్డాడు ఎవరు లాగినా ఆ బాలుడు విలవిల కొట్టుకున్నాడు రెండు గంటల పాటు ఆ బాలుని చూసిన ప్రయాణికులు అయ్యో పాపమని కన్నీరు పెట్టారు. ఇనుప కంచెలో నుండి ఆ బాలుడి తలను మెల్లగా తీయడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా లాభం లేకపోయింది. చివరకు అటువైపుగా వెళ్తున్న మరికొందరు ప్రయాణికులు ఈ బాలుని చూసి చివరకు కంచె కు ఉన్న ఇనుపరాడును గంట పాటు శ్రమించి కట్ చేసి బాలుని రక్షించారు. దీంతో బాలుని తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. అల్లాదుర్గం హైవే చౌరస్తా వద్ద బస్టాప్ లేకపోవడంతో ప్రయాణికులు బ్రిడ్జి కిందనే నిల్చుంటున్నారు హైవే రోడ్డు నిర్మించిన వారు ఈ ప్రాంతంలో బస్ స్టాప్ నిర్మించకపోవడం విచారకరమని పలువురు అంటున్నారు ఈ చౌరస్తా వద్ద నుండి నిత్యం వంద లాదిమంది ప్రయాణికులు అల్లాదుర్గం నుండి జోగిపేట సంగారెడ్డి హైదరాబాద్ తదితర ప్రాంతాలకు నిత్యం పోయి వస్తుంటారు ఈ ప్రాంతంలో బస్టాండ్ నిర్మాణం లేక ప్రయాణికుల బాధలు వర్ణన తీరంగా ఉన్నాయన్నారు ఎండకు ఎండుతూ వర్షానికి తడుస్తూ ప్రయాణికులు రోడ్డుపైనే నిరక్షిస్తున్నారు ఇప్పటికైనా ఈ ఐబి చౌరస్తా వద్ద బస్సుల కోసం నిరక్షించే ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ ఏర్పాటు చేసి కోరుచున్నారు.

# ప్రజాసేవ నా బాధ్యత

### దక్షిణంలో వైసీపీ జెండా ఎగురవేయడం ఖాయం

### ప్రజాదర్బార్ లో ఎమ్మెల్యే వాసుపల్లి స్పష్టం

(విశాఖపట్నం.జనవరి 12, తరణం ప్రతినిధి) అండగా నిలిచే ప్రజలకు సేవ చేయడం తన బాధ్యతని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు.ఏవీఎన్ కళాశాల జామియా మసీదు వద్ద ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రజా దర్బార్ లో వినతులు వెల్లువెత్తాయి.ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ప్రజల నుండి నేరుగా ఆర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. సీఎం రిలీఫ్ ఫండ్,నూతన రేషన్ కార్డులు,పింఛన్లు, మంజూరు,ప్రభుత్వ గృహాల కేటాయింపులు వంటి తదితర ఫిర్యాదులు వచ్చాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ వారంలో రెండు రోజులు దక్షిణ నియోజకవర్గం లో వార్డులుగా విభజించి ఐదు ప్రజాదర్బార్లు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజల సమస్యలతో పాటు ఆర్థిక భరోసా అందించడమే సంకల్పంగా పనిచేస్తున్నామన్నారు. ప్రజలకు సేవ చేయడం తన అదృష్టమని,జగనన్న కల్పించిన మరో అవకాశాన్ని వినియోగించుకుంటూ దక్షిణలో వైసీపీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే కిక్ బాక్సింగ్ లో గోల్డ్ మెడల్ సాధించిన 37వ వార్డు భజన కోవెల దగ్గర, గొల్ల వీధికి చెందిన నవోదయ జూనియర్ కాలేజీ విద్యార్థి కోనాడ శివాని (16) నీ ఎమ్మెల్యే వాసుపల్లి అభినందించారు శ్రీ వెంకటేశ్వర మెట్ట అల్లిపురం జాతరకు ఎరుకుమాంబ అమ్మవారి ఉత్సవాలకు హాజరుకావాలని ఆలయ కార్యనిర్వాహకులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు,ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు కార్పొరేటర్లు,మండల ప్రెసిడెంట్స్, వార్డ్ ప్రెసిడెంట్స్, క్లస్టర్ ఇంచార్జెస్, స్టేట్ డైరెక్టర్లు, స్టేట్ జిల్లా సీనియర్ నాయకులు,ఆలయ చైర్మన్లు, సచివాలయం కన్వీనర్స్, గృహశారదులు తదితరులు పాల్గొన్నారు.




# రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని అధికారం లోకి తీసుకువస్తాం.

### ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకల్లో నేతలు.




మదనపల్లె జనవరి 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని అధికారం లోకి తీసుకు వచ్చి రాహుల్ గాంధీ ని దేశ ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని పలువురు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో రాష్ట్ర కాంగ్రెస్ ఓబిసి అధికార ప్రతినిది శ్రీధర్, మాజీ డిసిసి వైస్ ప్రెసిడెంట్ గుండాల రామ చంద్రా, సింగం రామ కృష్ణ రెడ్డి, సీనియర్ లీడర్ శ్రీదేవి, పవన్, పారేసి లు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్ రాష్ట్రానికి తొలిసారి రావడం, త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న కార్యాచరణ ను దృష్టిలో పెట్టుకొని ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరిగిందన్నారు. 2024 లో రాహుల్ గాంధీని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి ని చేసే లక్ష్యం గా పనిచేస్తామన్నారు. ప్రియాంక గాంధీ రాహుల్ గాంధీ మాణిక్యం ఠాగూర్ వైఎస్ షర్మిల ల వెంట అందరూ ఐక్యంగా నడిచి ఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ కి పూర్వ వైభవం తెస్తామని చెప్పారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఆ దిశగా పార్టీకి నూతన జవసత్వాలు నింపుతామన్నారు.

# క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదగాలి

### పసుపులేటి పవన్ కుమార్

### ఘనంగా ప్రారంభమైన హ్యాండ్ బాల్ జూనియర్ బాలికల ఛాంపియన్షిప్

రాజంపేట. జనవరి .12 (తరణం ప్రతినిధి)మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య స్మారకార్థం తాళ్లపాక సమీపంలోని శాన్వి ఇంటర్నేషనల్ పబ్లిక్ స్కూల్ లో 45వ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ జూనియర్ బాలికల ఛాంపియన్షిప్ కార్యక్రమంలో పసుపులేటి పవన్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.గెలుపు ఓటములను ఆశించకుండా పాల్గొనడమే నైపుణ్యతను కనపరచడమే ముఖ్యమని భావించి రాణించాలన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో మరిన్ని పోటీలను నిర్వహించి ప్రోత్సహించదల్చామని ఆయన వ్యాఖ్యానించారు. అంతకుముందు వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు ముఖ్య అతిథులకు గౌరవ వందనం చేసి అభినందించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ భరత్, ఆంధ్రప్రదేశ్ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సి శ్రీనివాసులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి. రామాంజనేయులు, జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి లక్ష్మణ్, రవి, చంద్రశేఖర రావు, సత్య ప్రసాద్, సురేష్ కుమార్, నిర్మల , జయరాముడు తదితరులు పాల్గొనినారు పాల్గొన్నారు.



## ఖానాపూర్ లోఅయోధ్య రామ మందిరం ప్రాణ ప్రతిష్ట ఉత్సవాలు

ఖానాపూర్ జనవరి 12(తరణం బ్యూరో)అయోధ్య రామ మందిర శ్రీ బాలరాముని నూతన విగ్రహ ప్రాణప్రతిష్ఠ ఉత్సవాలు నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో5వ వార్డులో జరుగుతున్నట్లు ఖానాపూర్ విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ సభ్యులు తెలిపారు జనవరి13శనివారం రోజున ఉదయం 9 గంటల నుండి మహిళలకు ముగ్గుల పోటీలు21 ఆదివారం రోజున ప్రతి ఇంటికి కాషాయ జెండా మట్టి దీపాల పంపిణీ కార్యక్రమం 22సోమవారం గంగపుత్ర గణేష్ మండపం వద్ద అయోధ్య ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం ఎల్ ఈ డీ వాల్ ద్వారా ప్రత్యక్ష కార్యక్రమాన్ని తెలిపారు శ్రీ రామ జయ రామ జయ జయ రామ అనే విజయ మహా మంత్రమును అందరూ కలిసి సామూహికంగా108 సార్లు జపించాలని విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ కోరింది దీంతో పాటు హనుమాన్ చాలీసా పారాయణం మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని అన్నారు 5వ వార్డు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమన్ని విజయవంతం చేయలని విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ సభ్యులు కోరారు

## యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలి

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్




ఖానాపూర్ ( ఉట్నూర్) జనవరి 12(తరణం బ్యూరో) ఖానాపూర్ యువత వివేకానందుని ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండలంలోని హస్నాపూర్ గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉ ండాలన్నారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. యువత ఆశయాల సాధన కోసం కృషి చేయాలనీ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్,స్వామి వివేకానంద యూత్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. రక్తదానం చేసిన యువతను ఎమ్మెల్యే బోజు పటేల్ అభినందించారు

## వివేకానంద స్ఫూర్తి యువతలో రావాలి సిఐ డి మోహన్



ఖానాపూర్ జనవరి 12(తరణం బ్యూరో) యువత వివేకానందుని ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకోవాలని ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి మోహన్ అన్నారు శుక్రవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ బిజెపి బజరంగ్దళ్ బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు స్థానిక పద్మావతి నగర్ చౌరస్తాలో గల వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పడాల రాజశేఖర్ అశోక్ రెడ్డి హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు మంత్రరాజ్యం సురేష్ కొండ సురేష్ సాంకేతి వర్ధన్ నల్లూరి శ్రీధర్ కీర్తి మనోజ్ పెద్దలు పాల్గొన్నారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వివేకానంద స్వామి దేశభక్తిని పెంపొందించుకోవాలని అన్నారు

## దివ్యాంగులు స్పెషల్ సదరం క్యాంపును వినియోగించుకోవాలి

నిర్మల్ జనవరి 12(తరణం బ్యూరో) అంగవైకల్యం గల దివ్యాంగులు ప్రత్యేక సదరం క్యాంపును వినియోగించుకోవాలని నిర్మల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు ఈ మేరకు నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో జనవరి 23న నిర్వహించే సదర%శ% క్యాంపుకు, ఖానాపూర్ కడెం పెంభి.దస్తూరా బాద్, సంబంధించిన , భైంసా ప్రభుత్వాసుపత్రిలో జనవరి 31న నిర్వహించే దాంట్లో భైంసా తానూర్ కుబిర్ ముధోల్ కుంటాల లోకేశ్వరం నర్సాపూర్( జి) ఆర్లో(బొక్కల) దివ్యాంగులు సదరం క్యాంపులో సర్టిఫికెట్ కొరకు స్లాట్ బుక్ చేసుకోవాలని అన్నారు ఈ మేరకు ఔట్ పేషెంట్ ద్వారా ఆసుపత్రిలో నమోదు చేసుకొని 20వ తేదీ ఉదయం 11:30 గంటల నుండి స్పెషల్ క్యాంప్ కొరకు సంబంధిత మీ సేవలో బుక్ చేసుకోవాలన్నారు ఈ ప్రత్యేక క్యాంపులు నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రి ఆదేశాల మేరకు ఖానాపూర్ భైంసాలో నిర్వహించే క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## సంక్రాంతి సందర్భంగా ఉచిత కబడ్డీ పోటీలు

ఖానాపూర్ జనవరి 12(తరణం బ్యూరో)నూతన సంవత్సర సంక్రాంతి సందర్భంగా ఇలాంటి ఇంటర్వ్యూ లేకుండా కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు టిఆర్ఎస్వి ఉమ్మడి జిల్లా అద్యక్షులు నరేష్ తెలిపారుఈనెల 14.15 తేదిలలో ఖానాపూర్ కడం దస్తూరాబాద్ పేంబి ,4 మండలాలకు చెందిన యువకులకు సారంగాపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్వి ఉమ్మడి ఆదిలాబాద్ పశ్చిమ జిల్లా మాజీ అధ్యక్షులు కొప్పుల నరేష్ కుమార్ ఆద్వర్యంలో సారంగాపూర్ గ్రామంలో కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు దీనికి ఎలాంటి ఎంట్రీ ఫీజు (రుసుం) చెల్లించాల్సిన అవసరం లేదన్నారు ఆసక్తి గల కబడ్డీ క్రీడాకారులు శనివారం సాయంత్రం 4 గంటల వరకు ఈకింది సెల్ నెంబర్లను సంప్రదించాలని ఖానాపూర్ మండలం 9989586568. కడం.9440053816. దస్తూరాబాద్..9492137554 పేంబి మండలాలకు స్పందించినవారు 8340912066 సంప్రదించి వివరాలు కనుక్కొని కబడ్డీ క్రీడకు హాజరుకావాలని నరేష్ కోరారు

# హిందూ స్మశాన వాటిక వద్ద పిచ్చి మొక్కలు తొలగించండి..

## స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనక దేవసేనమ్మ



నెల్లూరు జనవరి 12(తరణం బ్యూరో ) ప్రజలు పెద్దల పండుగను పండుగ రోజుల్లో జరుపుకునేందుకు అనువుగా ఉండేందుకు స్మశాన వాటికవద్ద పరిశుభ్రం చేయించామని, ప్రజలు పండుగను సంతోషంగా జరుపుకోవాలని స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ కోరారు.గూడూరు పట్టణ సమీపంలోని హిందూ స్మశాన వాటికవద్ద చేపట్టిన జంగిల్ క్లియరెన్స్ పనులను ఆమె పరిశీలించారు.గూడూరు పట్టణ సమీపంలోని చల్ల కాలువ ప్రాంతంలో ఏర్పాటై ఉన్న హిందూ స్మశాన వాటిక వద్ద పిచ్చి మొక్కలు,చెత్తా చెదారాలు ఉన్నాయి.సమాధులవద్దకు వెళ్ళాలంటే విష సర్పాల బెడద ఎక్కువగా ఉంది.ఇది గుర్తించిన స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ స్పందించారు.స్మశాన వాటికవద్ద పురపాలక సిబ్బందితో జంగిల్ క్లియరెన్స్ చేయించారు.అక్కడ జరుగుతున్న పనులను శుక్రవారం మధ్యాహ్నం దేవసేనమ్మ పరిశీలించి సిబ్బందికి సూచనలిచ్చారు.అనంతరం స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ దేవసేనమ్మ మాట్లాడుతూ...గతేడాది కూడా జంగిల్ క్లియరెన్స్ చేయిస్తే ప్రజలు సంతోష పడ్డారన్నారు.ఎంతో సంతోషంగా సమాదుల వద్ద పెద్దల పండుగను జరుపుకున్నారని గుర్తు చేశారు.ఈ ఏడాది కూడా పెద్ద పండుగ సందర్భంగా ముందుగా జంగిల్ క్లియరెన్స్ ను కమిషనర్ చొరవతో చేపట్టామన్నారు.పారిశుద్ధ్య కార్మికుల సమ్మె కారణంగా రోడ్లల్లో చెత్తా చెదారాలున్నాయని,వాటిని సిబ్బంది తొలగిస్తున్నారని తెలిపారు.దుకాణ దారులు కూడా సహకరించాలని ఆమె వివరించారు.ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు కోదండ రామయ్య,రాము, పారిశుద్ధ్య కార్యదర్శి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి లేని సర్వరాయసాగర్.

## పంట పొలాలకు నీరుస్తున్నారా.
## 19న జరిగే బాబు సభను విజయవంతం చేయండి.
## పుత్తా నరసింహారెడ్డి.



కమలా పురం జనవరి12: (తరణంవిలేఖరి)సర్వరాయ సాగర్ అభి వృద్ధి పేరుతో వేసిన రాయి రాయి లాగానే ఉందని అభివృద్ధి ఏమాత్రం కనిపించలేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉ పాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి ఎద్దేవ చేశారు. ఈరోజు స్థానిక పార్టీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 135 కోట్ల వ్యయంతో సర్వరాయ సాగరు అభివృద్ధి చేసి 25 వేల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని గొప్పలు చెప్పారని ఇప్పటివరకు 25 ఎకరాలు కూడా సాగునీరు అందించలేదని ఆయన విమర్శించారు. సర్వరాయ సాగర్ నీటిని కేవలం ముఖ్యమంత్రి సిమెంటు పరిశ్రమకు ఎమ్మెల్యే చేపల చెరువుకు మాత్ర మే వాడుకుంటున్నారని అన్నారు. వైసీపీప్రభుత్వంలో అనేక వథకాలు ఉన్నప్పటికీపలు రకాల షరతులతో పథకాలు అందరికీ అందలేదని విమర్శించారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని మరి కొద్ది రోజులు కార్య కర్తలు కష్టపడి ప ని చేయాలని ఆయన పిలుపుచ్చారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పథకాలను పునరుద్ధిస్తామని ఆయన అన్నారు. ఈ నెల 19వ తేదీన కమలాపురం పట్టణంలోని సీఎస్ఐ గ్రౌండ్ మైదానంలో నిర్వహించే తెలుగుదేశం పిలుస్తుంది రా కదలిరా అనే కార్యక్రమానికి పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు హాజరవుతున్నారని తెలిపారు. కడవ పార్లమెంటు పరిధిలోని నియవర్గాల సంబంధించి ఈసమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. సభను విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలోని ప్రతీ కార్యకర్త నాయకులు కృషి చేయాలని ఆయన కోరారు. నియోజకవర్గస్థాయి సమావేశంలో జనసేన పార్టీ నాయకులు ఇంది రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు శివారెడ్డి, కడప పార్లమెంటరీ మైనారిటీ నాయకులు ఖాదర్ బాషా, పుత్తా ఎల్లారెడ్డి పార్టీ ఆరు మండలాల అధ్యక్షులు రాఘవరెడ్డి, గంగిరెడ్డి, టక్కోలి కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, దివాకర్ రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షులు ఎర్రబల్లె సుబ్బారెడ్డి, ఐ టి డి పి మండల ఛాంపియన్ అబ్దుల్ నబీ, గజ్జల సుబ్బిరెడ్డి లువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బకాయిలు చెల్లించే వరకు పోరాటం ఆగదు.

## -యుటిఎఫ్ కడప జిల్లా శాఖ హెచ్చరిక.



కడప జనవరి 12 (తరణం విలేకరి)ఉద్యోగ,ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన అన్ని రకాల బకాయిలను చెల్లించే వరకు పోరాటం ఆగదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మి రాజా, కడప జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు హెచ్చరించారు.శుక్రవారం ఉదయం కడపలోని యుటిఎఫ్ భవన్లో యుటిఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. సమావేశ ప్రారంభానికి ముందుగా యుటిఎఫ్ నిర్మాతల్లో ఒకరైన కామ్రేడ్.మైనేని వెంకటరత్నం 33వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, ఆయన సేవలను కొనియాడారు.అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉ పాధ్యాయుల పక్షపాతిగా ఉంటామని గత ఎన్నికలకు ముందు ప్రకటించి, ఉద్యోగులు అండదండలతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి సర్కార్, ఉద్యోగుల పట్ల కక్షపూరిత చర్యలకు పాల్పడడం దుర్మార్గమన్నారు. ఉద్యోగులు తమ అవసరాల కోసం దాచుకున్న సొమ్మును సైతం రాష్ట్ర ప్రభుత్వం తమ అవసరాలకు మళ్లించి ఉద్యోగుల అవసరాల కోసం చెల్లించకపోవడం తగదన్నారు. ఉద్యోగులు కూడబెట్టుకున్న ప్రావిడెంట్ ఫండ్, ఏపీజీఎల్ఐ సొమ్మును ఉద్యోగులకు తెలియకుండానే వాడుకున్న చరిత్ర ఈ ప్రభుత్వానికే దక్కిందన్నారు. తాము దాచుకున్న సొమ్ము నుండి తమ పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, గృహ నిర్మాణాలు, ఇతర అవసరాల కోసం రుణాలకు దరఖాస్తు చేస్తే నెలల తరబడి చెల్లింపులు లేవన్నారు. తమ సొమ్మును తమకు తెలియకుండా వాడుకునే హక్కు ఈ ప్రభుత్వానికి ఎవరిచ్చారని వారు నిలదీశారు. తమ బకాయిలను చెల్లించాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఉ ద్యమిస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని వారు విమర్శించారు. ఉ ద్యోగుల అన్ని రకాల బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ జనవరి 9, 10వ తేదీలలో రాష్ట్ర కేంద్రమైన విజయవాడలో 36 గంటల ధర్నాకు పిలుపునిస్తే సమస్యను పరిష్కరించాల్సిన ప్రభుత్వం పోలీసుల చేత ఉపాధ్యాయులను అరెస్ట్ చేయించి, దీక్షలను భగ్నం చేయడాన్ని వారు తీవ్రంగా తప్పు పట్టారు. ఉద్యోగ, ఉ పాధ్యాయులకు చెల్లించాల్సిన ప్రావిడెంట్ ఫండ్, ఏపీజీఎల్ఐ, డిఏ, సరెండర్ లీవ్, మెడికల్ రీయంబర్స్మెంట్, పిఆర్సీ బకాయిలు వెరసి 18 వేల కోట్ల రూపాయల పైబడి ఉందన్నారు. బటన్ నొక్కడం ద్వారా సంక్షేమ పథకాలన్నిటినీ విజయవంతంగా అమలు చేస్తున్నానని పదే పదే ప్రకటించుకుంటున్న ముఖ్యమంత్రి ఉద్యోగుల బకాయిల బటన్ ఎందుకు నొక్కడం లేదో సమాధానం చెప్పాలన్నారు. 2023 జులై ఒకటో తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు నూతన పిఆర్సీని అమలు చేయాల్సి ఉండగా కమిషన్ ను నియమించి చేతులు దులుపుకున్నారే తప్ప, విధివిధానాలు రూపొందించి అమలు చేసిన పాపాన పోలేదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఎండగడుతూ, ఉ ద్యోగులకు ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలను పూర్తిస్థాయిలో చెల్లించే వరకూ పోరాటాన్ని కొనసాగించాలని యుటిఎఫ్ నిర్ణయించిందన్నారు. అందులో భాగంగానే జనవరి 14వ తేదీ భోగిమంటలలో ప్రభుత్వ విధానాలను, నిర్లక్ష్యాన్ని దహించే విధంగా వినూత్నంగా కార్యక్రమాలను చేపడతామని, జనవరి 19వ తేదీ పట్టణ, తాలూకా కేంద్రాలలో నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని, జనవరి 24వ తేదీ జిల్లా కేంద్రంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని, జనవరి 31వ తేదీ నుండి ఫిబ్రవరి 3వ తేది వరకు జిల్లా కేంద్రాలలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించాలని యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ తీర్మాణించిందన్నారు. వీటిని జయప్రదం చేసేందుకు ఉద్యోగ, ఉపాధ్యాయులు కలిసి రావాలని వారు పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి ఉద్యోగ, ఉపాధ్యాయుల అన్ని రకాల బకాయిలను తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ ప్రభుత్వం తగు మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు కె.చెన్నయ్య, సి.శ్రీనివాసులు, సి.వి.రమణ, వి.పర్వీన్, ఎ.శ్రీనివాసులు, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# యల్లటూరు ఆధ్వర్యంలో వేడుకగా ముగ్గుల పోటీలు

## ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు





రాజంపేట. జనవరి 12 (తరణం ప్రతినిధి) రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల క్రీడా మైదానం లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు పట్టణవాసులతో పాటు మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు గ్రామీణ సంప్రదాయం ఉట్టిపడేలా వివిధ ఆకృతులలో రంగురంగుల రంగవల్లులు ఆకర్షణీయంగా అలంకరించారు. ఎల్లటూరు శ్రీనివాసరాజు క్రీడా మైదానానికి చేరుకుని పోటీలను పర్యవేక్షించారు. గెలుపొందిన మహిళలకు ప్రథమ బహుమతిగా రూ 15 వేలు, ద్వితీయ బహుమతి రూ 10 వేలు, తృతీయ బహుమతి రూ 5 వేలు తో పాటు పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ అంతరించిపోయిన తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలు, సంప్రదాయ బద్ధమైన ఆచార-వ్యవహారాలు పరిరక్షించేందుకే ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున మహిళలు ఈ పోటీలలో పాల్గొనడం ఆనందకర విషయమని అన్నారు. ఈ సంక్రాంతి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఇంటిలోనూ వేడుకగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సింగంశెట్టి నరేంద్ర, వీ ఎన్ కె కుమార్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఫోటో రైట్ అప్ : పోటీలను పర్యవేక్షిస్తున్న శ్రీనివాసరాజు

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు.

## నియోజకవర్గం నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్.



మదనపల్లె జనవరి 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :కాంగ్రెస్ పార్టీలో చురుకైన నేత ప్రియాంక గాంధీ అని మదనపల్లె నియోజకవర్గం నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ కితాబు నిచ్చారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ తన తండ్రి స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ, తన తల్లి సోనియా గాంధీల నుండి రాజకీయ వారసత్వాన్ని పునికి పుచ్చుకొని కాంగ్రెస్ పార్టీలో అగ్రనేతగా ఎదిగారని కొనియాడారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారం చేసి ప్రియాంక గాంధీ ఉత్తేజ పూర్వక ప్రసంగాలు చేస్తున్నారన్నారు. ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు అలంకరించాలని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అదే విధంగా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రెడ్డి సాహెబ్ మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఎస్.కె.బాషా, మీనా కుమారి, ఎల్.చలపతి, వై.సురేంద్ర రెడ్డి, మహబూబ్ రఫీ, మహమ్మద్ రఫీ, మహమ్మద్ అలీ, అన్వర్, సమీర్, కాసీం, సయ్యద్, సోను, శరత్ కుమార్ రెడ్డి, రవి, గుల్సన్, బయ్యారెడ్డి, ఈశ్వరమ్మ, దివ్య, అర్బాజ్, దర్బార్ మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎ పి భూ యాజమాన్య హక్కు చట్టం రాజ్యాంగ విరుద్ధం




కడప, చిన్న చౌక్, జనవరి -12-(తరణం విలేఖరి)- ఆంధ్రప్రదేశ్ భూ యాజమాన్యహక్కు చట్టం 2022 ను వెంటనే రద్దుచేయాలని కడప, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు, కమలాపురం బార్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు కడప కలెక్టరేట్ ను ముట్టడించి చట్టాన్ని రద్దుచేయమని ఏపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆనంతరం కడపకలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో భాగంగా న్యాయవాదులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం ప్రజల భూములపై యాజమాన్య హక్కులకు సంబంధించి ఒక ప్రత్యేకచట్టం తీసుకువచ్చిందని, ఈ చట్టం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, భూ వివాదాలకు సంబంధించి ఈ చట్టం న్యాయ వ్యవస్థయొక్క పరిధిని, అధికారాలను దూరం చేస్తుందని, తీర్పులిచ్చే అధికారం కోర్టులనుండి ప్రభుత్వఅధికారుల చేతుల్లోకి తీసుకువెళ్తుందని, తత్ఫలితంగా భూ ఆక్రమణదారులకు, రాజకీయనాయకులకు మరియు బడాబాబులకు ఈ చట్టం ఒకఆయుధంగా తయారవుతుందని బలవంతులదే భూమి అన్నట్లుగా భూదందాలు, భూ ఆక్రమణలు, భూ కబ్జాలు ఎక్కువ అవుతాయని ఆయన అన్నారు. ఈ చట్టం అమలులోకి వస్తే ముఖ్యంగా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు కబ్జాదారుల కోరల్లో ఇరుక్కుపోతారని, తమ భూములను కోల్పోవాల్సి వస్తుందని వారు అన్నారు. ఈ చట్టాన్ని వెంటనే రద్దుచేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని రాష్ట్రప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ల అధ్యక్షులు జివి రాఘవరెడ్డి, నారాయణరెడ్డి, అబిద్ హుస్సెన్, సీనియర్ న్యాయవాదులు రామకొండయ్య, కర్నాటి భువన ఏకాదశరెడ్డి, ఏపీ న్యాయవృత్తిదారులసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సింగనమల సుమన్, ప్రముఖ న్యాయవాదులు డి రాజశేఖర్, ఏ సంపత్ కుమార్, విజయ్ కుమార్, పి.యస్. బాలసుబ్రమణ్యం, పలువురు మహిళా న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

# భాకరాపేటలో ముగ్గుల పోటీలు

సిద్దవటం జనవరి 12 (తరణం విలేఖరి) భాకరాపేట గ్రామంలో టిడిపి పార్లమెంట్ ఉ పాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య బ్రదర్స్ ఆర్థిక సహకారంతో నిర్వహించిన ముగ్గుల పోటీలు శుక్రవారం భాకరాపేట క్రీడా మైదానంలో వైభవంగా ముగిసాయి,ప్రముఖ మహిళా న్యాయవాది సుధామని విజేతలను ఎంపిక చేసారు,మొదటి బహుమతి పల్లపోతుల స్వప్న రెండవ బహుమతి తుమ్మల శ్రావణి మూడవ బహుమతి రమణి గెలుపొందారు మిగతా పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులు ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి,టిడిపి మండల ఇంచార్జి దశరథ నాయుడు,రాష్ట్ర టిడిపి బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కాడే శ్రీనివాసుల నాయుడు,మాజీ సర్పంచ్ రాజశేఖర్ యాదవ్,రాజంపేట టిడిపి అధికార ప్రతినిధి కడితం రామ్మోహన్ నాయుడు,మాజీ సింగల్ విండో అధ్యక్షులు సుధా మురళి,టిడిపి ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేష్,తెలుగు యువత మండల అధ్యక్షులు పుత్తా సుధీర్,పెద్దపల్లె మాజీ ఉపసర్పంచ్ పల్లపోతుల రమణ,బిసి సెల్ నాయకుడు కృష్ణ యాదవ్ ,పెద్దపల్లె టిడిపి ప్రధాన కార్యదర్శి అనుపుల్లయ్య, బూత్ కన్వీనర్లు బాలినేని సుబ్బారాయుడు,పుత్తా ఎల్లయ్య,నేకనాపురం యూనిట్ ఇంచార్జి వీరనాల రామచంద్ర,మాధవరం యూనిట్ ఇంచార్జి గూండ్ల నాగేంద్ర,విద్యాకమిటీ చైర్మన్ రెడ్డయ్య నాయుడు,తదితరులు పాల్గొన్నారు

13.01_Thur-Tharanam 1-8.qxd 1/12/2024 7:43 PM Page 8



# స్ఫూర్తినిస్తున్న సామాజిక సమత సంకల్పం

## -జేసీ జి.గణేష్ కుమార్





కడప, జనవరి 12 (తరణం బ్యూరో) : రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సామాజిక సమత సంకల్పం జిల్లా లోని అన్ని వర్గాల ప్రజల్లో స్ఫూర్తిని నింపుతోందని.. ప్రతీ ఒక్కరినీ సామాజిక న్యాయ మార్గంలో నడిపించేందుకు ఈ కార్యక్రమం ప్రేరేపిస్తుందని జేసీ జి.గణేష్ కుమార్ పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ స్పందన హాలులో.. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సామాజిక సమతా సంకల్ప సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా.. జేసీ గణేష్ కుమార్ హాజరై జిల్లాలో సామాజిక సమతా సంకల్పం లో భాగంగా చేపడుతున్న. కార్యక్రమాల నిర్వహణపై సంబందిత నోడల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ... ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిర్దేశించిన సామాజిక న్యాయ మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయానికి నిలువెత్తు ప్రతిరూపంగా.. విజయవాడలోని స్వరాజ్య మైదానంలో 125 అడుగుల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 20 ఎకరాల విస్తీర్ణంలో దాదాపు రూ.400 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన అంబేద్కర్ స్మృతివనంలో ఈ విగ్రహం నిర్మించడం జరిగిందన్నారు. ప్రతిష్టాత్మకమైన ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని... రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల 19న అవిష్కరించనున్నారన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా.. ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక న్యాయ కార్యక్రమాలను ప్రతిబింబించేలా ఈ నెల 9వ తేదీ నుండి 19వ తేదీ వరకు.. సామాజిక సమతా సంకల్పం కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో గ్రామ సచివాలయాల స్థాయి వరకు.. వివిధ రకాలైన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగానే కలెక్టరేట్ లో ఛాయా చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డా.బి.ఆర్. అంబేద్కర్ ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప దార్శనికుడని, సామాజిక న్యాయం సాధించడంలో ఆయన మార్గం అనుసరణీయమని తెలిపారు. ఆ మహానేత జీవిత చరిత్ర, ఆయన సమాజానికి చేసిన సేవలను.. ఈ ఛాయా చిత్రాల ద్వారా తెలుసుకుని.. ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలని తెలిపారు.కార్యక్రమంలో ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి జేసీ జ్ఞాఎస్ కుమార్.. పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రసంగం అనంతరం డా. బి.ఆర్. అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తామని.. అందరితో ప్రతిజ్ఞ చేయించి.. ప్రతిజ్ఞ ఫ్లెక్సీపై సంతకాలు చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డా. బి.ఆర్.అంబేద్కర్ గారి ఛాయా చిత్ర ప్రదర్శన (ఫోటో ఎగ్జిబిషన్)ను ప్రారంభించిన జేసీ.. అంబేద్కర్ జీవితంలోని పలు ఘట్టాలను ప్రతిబింబించే ఛాయా చిత్ర ప్రదర్శనను, ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డిపివో ప్రభాకర్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, ఎస్సి, బిసి, మైనార్టీ కార్పొరేషన్ల ఈడిలు డా. వెంకట సుబ్బయ్య, జయసింహ, డా. బ్రహ్మయ్య, డిఆర్డీఏ, మెప్మా పీడిలు ఆనంద్ నాయక్, సురేష్ రెడ్డి, డీఈవో రాఘవరెడ్డి, డిసిహెచ్ఎస్, జిజిహెచ్ సూపరింటెండెంట్ లు డా.హిమదేవి, డా.రమాదేవి, డీసీవో సుభాషిణి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితాకు వచ్చిన దరఖాస్తులనుపెండింగ్ లేకుండా వెంటనే క్లియర్ చేయాలి

## బోగస్ అప్లికేషన్లు ఫైల్ చేస్తే ఎఫ్ఐఆర్ నమోదు

## జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్



అన్నమయ్య జనవరి 12 (తరణం బ్యూరో)జనవరి 22వ తేదీన ఓటర్ల జాబితా విడుదల చేయడం జరుగుతుందని ఓటర్ జాబితా కొరకు వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వెంటనే క్లియర్ చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ గిరీష పి ఎస్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఓటర్ జాబితా కొరకు వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఒక్కటి కూడా పెండింగ్ లేకుండా వెంటనే క్లియర్ చేయాలన్నారు. జనవరి 22వ తేదీన ఓటర్ల జాబితా విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఎక్కడ కూడా బోగస్ అప్లికేషన్స్ ఫైల్ చేయకూడదని బోగస్ అప్లికేషన్లు వచ్చినట్లయితే సంబంధిత వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఓటర్ జాబితా అంశంలో భాగంగా పీఎస్ఈ, డిఎస్ఈలో వందశాతం ఫారం 7 జనరేట్ చేయాలన్నారు. డబుల్ ఎంట్రీలు ఉండకుండా చూసే బాధ్యత తాసిల్దార్లు, ఆర్డీవోలపై ఉందన్నారు. క్లస్టర్ వారీగా ఫారం 7, ఫారం 8 మరియు సాంకేతిక సమస్యతో పెండింగ్ ఉన్నవాటిపై బిఎల్ఓలు ఒకటికి రెండుసార్లు పరిశీలించి వెంటనే క్లియర్ చేయాలన్నారు. ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఈవీఎంలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 1607 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు ర్యాంపు, త్రాగునీరు, నీటి వసతి, ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం, లైటింగ్ వంటి వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎక్కడైనా రాజకీయ పార్టీల ప్రతినిధులు సమస్యాత్మక, అతి సమస్యాత్మక, పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు గుర్తించినట్లయితే వెంటనే అలాంటి పోలింగ్ స్టేషన్ల వివరాలు తమకు పంపాలన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ ఓ సత్యనారాయణ, రాయచోటి ఆర్డీవో రంగస్వామి, ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్యజిల్లా స్కిల్ హబ్ ను సందర్శించిన గుడ్ నైబర్స్ సౌత్ కొరియా సభ్యులు



అన్నమయ్య జనవరి 12 (తరణం బ్యూరో)ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా రాయచోటిలో పాలిటెక్నిక్ కాలేజీలో నిర్వహిస్తున్న స్కిల్ హబ్ సెంటర్ను ను గుడ్ నైబర్స్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ సౌత్ కొరియా టీమ్ సభ్యులుగురువారం సందర్శించారు. సౌత్ కొరియా టీం సభ్యులు స్కిల్ హబ్ నందుట్రైనింగ్ తీసుకుంటున్న అభ్యర్థులతో మాట్లాడి, వారికి ఎటువంటి ట్రైనింగ్స్ ఇస్తున్నారు, శిక్షణల యొక్క మౌలిక సదుపాయాలు ఎలా వున్నాయి మరియు అవి ఏ విధంగా ఉన్నాయి, శిక్షణ అనంతరం స్కిల్ డెవలప్మెంట్ ద్వారా వారికి ఏ విధమైనా ఉపాది అవకాశాలు కల్పిస్తున్నారు, అనే దాని గురించి తెలుసుకోవటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి శ్రీ హరికృష్ణ గారు మాట్లాడుతూ, సౌత్ కొరియా టీమ్ మెంబర్స్( హన్, జమ్మిలియా, మరియు సందీప్ గుప్త ) కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏ విధంగా పనిచేస్తుంది వాటి ద్వారా ఎలాంటి నైపుణ్య కార్యక్రమాలు జిల్లాలో జరుగుతున్నాయి అని దాని గురించి పూర్తిగా వివరించడం జరిగింది. సౌత్ కొరియా టీమ్ మెంబర్స్ ఇక్కడ శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులతో పూర్తిగా మాట్లాడం తర్వాత రాబోయే రోజులలో వారికి గుడ్ నైబర్స్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ తరపు నుండి ఉపాధి అవకాశాలలో తమ వంతు సాయంతం చేస్తామని వారి ఆర్గనైజేషన్ తరపునుండి వీలైనంతవరకు మన అభ్యర్థులకు మరియు జిల్లాలో జరిగే అన్ని ట్రైనింగ్ సెంటర్లో ట్రైనింగ్ తీసుకుంటున్నటువంటి వారికి, వారు సహాయం చేస్తామని తెలిపారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి మరియు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ గారు గుడ్ నైబర్స్ టీం మెంబెర్స్ ని శాలువాలతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గుడ్ నైబర్స్ ఇండియా మేనేజర్ నాగేశ్వరావు, కోరియా టీం మెంబెర్స్, శిక్షకులు, సిబ్బంది

# సమాజంలో యువత పాత్ర కీలకం

రాయచోటి జనవరి 12 తరణం ప్రతినిధి స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో డిఎస్పీ మహబూబ్ బాష, విఆర్ రెడ్డి.రాయచోటి:ఏ దేశ పురోగతి అయినా ఆ దేశ యువతపైనే ఆధారపడి ఉంటుందని డిఎస్పీ మహబూబ్ బాషా, విఆర్ విద్యా సంస్థల అధినేత విఆర్ రెడ్డి పేర్కొన్నారు. స్వామి వివేకానంద 161 వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి చిత్ర పటానికి పూలమాల వేసి స్థానిక సాయి ఇంజనీరింగ్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్ర, విఆర్డీఎస్ సంయుక్తంగా జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషిస్తుందని, యువతకు బలం, అంకిత భావం ప్రపంచ వ్యాప్తంగా సానుకూల మార్పులను నడిపించే సామర్థ్యం ఉందన్నారు. సాయి కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి, అన్నమయ్య జిల్లా టూరిజం ఆఫీసర్ నాగ భూషణం మాట్లాడుతూ భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటడంతో పాటు యువతకు స్ఫూర్తి దాయకంగా నిలిచిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. అనంతరం వ్యాస రచనల పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రసంశపత్రం, మెమోంటోలు అందచేశారు. ముఖ్య అధితులుగా పాల్గొన్న డిఎస్పీ మహబూబ్ బాష, విఆర్ రెడ్డి,నాగభూషణం, సుధాకర్ రెడ్డి ని నెహ్రూ యువకేంద్ర సభ్యులు, విఆర్డీఎస్ సురేంద్రరెడ్డి, సోమల వెంకటేశ్వర్లు శాలువా, మెమోంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాయి కళాశాల ప్రిన్సిపాల్ బాలాజీ, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీలకు గుర్తింపు అభివృద్ధి తెలుగుదేశం తోనే సాధ్యం



రాజంపేట. జనవరి. 12 (తరణం ప్రతినిధి)తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం రాజంపేట పట్టణంలోని బత్యాల భవన్ లో జయహొ బిసి కార్యక్రమాలకు పిలుపునిస్తూ తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, బీసీ సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు, తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రేవూరి నరసింహ నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైసీపీలో బీసీ నేతలకు, ప్రజలకు గౌరవం లేదన్నారు. పెద్దిరెడ్డి, విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి ముందు బీసీ నాయకులు బానిసలుగా ఉండాలన్నారు.వైసీపీ బీసీ నేతలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని, డాక్టర్ సంజీవ్ లాగానే మరికొద్ది రోజుల్లో చాలా మంది బీసీ నేతలు వైసీపీని వీడనున్నారన్నారు.రాష్ట్రంలో జగన్ రెడ్డి పాలన మొదలు పెట్టినప్పటి నుంచి బీసీ సామాజిక వర్గానికి తీరని అన్యాయం జరుగుతోందన్నారు.జగన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు.సంక్షేమ పథకాల ద్వారా డబ్బులు అందజేస్తామని జగన్ రెడ్డి చెబుతుండగా, సీఎం చెబుతున్న దానికి భిన్నంగా ప్రజల ఖాతాలు ఖాళీ అవుతున్నాయన్నారు.బీసీ యువతకు సరైన విద్యా ప్రోత్సాహకాలు అందడం లేదన్నారు.ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో బిసిలపై అరాచకలు కొనసాగు తున్నాయన్నారు.రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థలన్నీ చిన్నాభిన్నం అయ్యాయని ఆరోపించారు.సరైన నాయకత్వం లేకపోవడంతో రాష్ట్రంలోని వ్యవస్థలన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు.ప్రస్తుత ప్రభుత్వంలో బీసీలకు రాజకీయ భవిష్యత్తు లేదని,పార్టీ కేవలం ఒకే సామాజికవర్గం ఆధీనంలో ఉంది అని మండి పడ్డారు.ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు పాల్గొన్నారు.

# రైతులుగా అవసరమైన ఎరువులను ఆర్ బి కే లో అందుబాటులో ఉంచండి.

## సంబటూరు ప్రసాద్ రెడ్డి

కమలాపురం, జనవరి 12(తరణం విలేఖరి) రైతులకు అవసరమైన ఎరువులను ఆర్ బి కే లో అందుబాటులో ఉంచాలని ఉద్యానవనసలహా దారుడు ఎస్ ప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం జరిగిన మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు ఆఫీస్ నందు సలహా మండలి సభ్యులు రైతులు సమక్షం లో నిర్వహించడంజరిగింది.రాష్ట్ర ఉద్యానవన శాఖ సలహాదారు సంబటూరు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు భరోసా కేంద్రం లో అవసరమైన ఎరువులను తప్పకుండా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ.వి.నరసింహ రెడ్డి మాట్లాడుతూ కమలాపురం మండలం లోనీ రైతు భరోసా కేంద్రం లో 100 లీటర్ల నానో యూరియా అందుబాటులో ఉన్నది అని రైతులు నానో యూరియా ను వినియోగించుకోవాలని తెలిపారు .మండల వ్యవసాయ అధికారి ఎం .సరస్వతి మాట్లాడుతూ రబీ 2023 లో సాగు చేసిన పంటల కు రైతులు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని తెలిపారు.%వ% క్రాప్ నమోదు తరువాత ఈ కేవైసీ ని తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. కమలాపురం మండలం లో బుడ్డ శనగ 8500 ఎకరాలు,మినుము7025 ఎకరాలు ,మొత్తం గా 16153 ఎకరాలు సాగు చేశారు అని తెలిపారు.పశు సంవర్ధక శాఖ వెటర్నరీ డాక్టర్ మల్లి కార్జున రెడ్డి మాట్లాడుతూ పశు భీమ తప్పని సరిగా చేసుకోవాలని తెలిపారు. గాలి కుంటు వ్యాధి నివారణకు గాను ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ ను పశువులకు వేయించాలని తెలిపారు. రైతులు జింక్, జిప్సం, స్ప్రయేర్లు, టార్పలిన్ పట్టలు సబ్సిడీ ద్వారా అంద చేయాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదిక పంపించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ సమావేశం లో జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ఉత్తమా రెడ్డి,రామ సుబ్బా రెడ్డి , భాస్కర్,రైతులు,వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రానున్న సార్వత్రిక ఎన్నికలలో అన్ని విభాగాలు కలిసి సమర్థవంతంగా పని చేద్దాం

## జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్




కడప జనవరి 12 (తరణం క్రైమ్ రిపోర్టర్) రానున్న సార్వత్రిక ఎన్నికలలో అన్ని విభాగాలు కలిసి సమర్థవంతంగా పని చేద్దామని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని పోలీసు, సెబ్, ఆర్టీఏ, అటవీశాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.రానున్న ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా ప్రణాళికా బద్దంగా అన్నిరకాల ముందస్తు చర్యలు చేపడదామన్నారు. స్టాటిక్ చెక్ పోస్టులు, డైనమిక్ చెక్ పోస్టులలో సమన్వయంతో పని చేద్దామన్నారు. బెల్టు దుకాణాలు జిల్లాలో ఉండకూడదు. అక్రమంగా నగదు, బంగారు ఆభరణాల తరలింపు జరుగకూడదన్నారు. ఎన్ డి పి ఎల్, డిపిఎల్ నిబంధనల ప్రకారం సీజ్ చేయాలి. ఉన్నది ఉన్నట్లు సీజ్ చేసి వేగవంతంగా డిస్పోజల్ చేయాలి. కేసు నమోదు, నిందితుల అరెస్టు అంతా చట్టపరంగా జరగాలి. తరలింపుదారులతో పాటు మూలమైన కింగ్ పిన్ లను కూడా వదలొద్దని, నాటు సారా, గంజాయి సీజ్ చేయాలని ఆదేశించారు. పి.డి యాక్టుకు అర్హులైన వారిని ఐడెంటిఫై చేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తరలిస్తున్న నగదు సీజ్, తదనంతర ప్రక్రియ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అటవీశాఖ పరిధిలోని మెటీరియల్ కూడా అక్రమంగా రవాణా జరుగరాదన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ కె.ప్రవీణ్ కుమార్, ఇంచార్జ్ డి.టి.సి మురళి, అటవీ, రవాణా, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.